

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 17 మే 2025

పేజీలు 11


వారి వైపు న్యాయం ఉంది. ఆ నిజాయితీని జిల్లా రెవెన్యూ అధికారులు సైతం గుర్తించారు. ఆ పేద కుటుంబంలోని అక్కాచెల్లెళ్లకు తమవంతుగా అండగా నిలిచారు. అడ్డగింపు దారులకు బుద్ధి చెప్పేలా ఆర్డీవో సైతం తన కోర్టు పరిధిలో భూమిని వారి స్వాధీనపరిచారు. అయినా అమ్మినవారు హైకోర్టుకు వెళ్లి భూమిని తమ పరం చేసుకోవాలని చూసిన ఆశలకు న్యాయస్థానం సైతం గండి కొట్టింది.

# న్యాయం వైపే తీర్పు.. 26 యేళ్ల నిరీక్షణకు తెర

## అక్క చెల్లెళ్లలో ఆనందం

### సంతోషంతో సాగు భూములోకి అడుగుపెట్టిన రైతు బిడ్డలు

వారి వైపు న్యాయం ఉంది. ఆ నిజాయితీని జిల్లా రెవెన్యూ అధికారులు సైతం గుర్తించారు. ఆ పేద కుటుంబంలోని అక్కా చెల్లెళ్లకు తమవంతుగా అండగా నిలిచారు. అడ్డగింపు దారులకు బుద్ధి చెప్పేలా ఆర్డీవో సైతం తన కోర్టు పరిధిలో భూమిని వారి స్వాధీనపరిచారు. అయినా అమ్మినవారు హైకోర్టుకు వెళ్లి భూమిని తమ పరం చేసుకోవాలని చూసిన ఆశలకు న్యాయస్థానం సైతం గండి కొట్టింది.



అనంతపురం ( రాప్తాడు), మేజర్ న్యూస్ : నిజాయితీగా ఆ రైతు బిడ్డల వైపే తీర్పునిచ్చింది. అంతే ఇంకేముంది. ఆ రైతు బిడ్డలైనా అక్కచెల్లెళ్లలో ఆనం దానికి అవధులు లేవు. ఒక్క సారిగా సాగు భూములోకి వెళ్లి సంతోషంతో 26 ఏళ్ల నిరీక్షణకు తెరపడిందని కుటుంబ సమేతంగా ఆనం దంలో మునిగిపోయిన సంఘటన శుక్రవారం రాప్తాడు నియోజకవర్గ పరిధిలో చోటుచేసుకుంది.

మిగతా 2లో



# మాకొద్దు..

- మెడికల్ కళాశాల మెస్ బిల్లుల వ్యవహారంపై ఉన్నతాధికారుల అనాసక్తి
- వైస్ ప్రిన్సిపల్ పదవికి రాజీనామా
- ఖాళీ పేపర్ల ప సంతకాలు చేయాలని ఉన్నతాధికారి ఒత్తిడి

## రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన వ్యవహారం

3లో


అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

ప్రభుత్వ మెడికల్ కళాశాల వ్యవహారం రోజుకు ఒక మలుపు తిరుగుతోంది. మెడికల్ కళాశాల హాస్టల్ వ్యవహారంలో జరిగిన అవకతవకలపై కమిటీని నియమించారు. కమిటీలో కీలకంగా వ్యవహరించాల్సిన ఓ ఉన్నతాధికారిని తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. ప్రధానంగా కమిటీలో ఆమె కీలకంగా వ్యవహరించాల్సిన సమయంలో వ్యవహారం తనకు వద్దు అంటూ కమిటీలోని ఇద్దరు ప్రధాన సభ్యులు వ్యవహరించిన తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



సూర్య
15 May 2025 - Page 1
రూ.60 లక్షల గోల్‌మాల్ అంటూ తీవ్ర ఆరోపణలు
మెడికల్ కళాశాలలో మెస్ బిల్లుల లొల్లి
3

ఇందులో ప్రధానంగా ఎలాంటి అవకతవకలు జరగలేదని మొత్తం వ్యవహారం కమిటీ సభ్యులు విచారించిన కేవలం తెల్లకాగితంపై సంతకాలు చేసి చేతులు దులుపుకోవాలని వారిని ఓ ఉన్నతాధికారి తీవ్రమైన ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో వారు తమ పదవులకు సైతం రాజీనామా చేసినట్లు శుక్రవారం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తీవ్ర దుమారం రేపింది.



# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా!

నార్పల

- యదేచ్ఛగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నా చోద్యం చూస్తున్న అధికారులు
- స్థానిక నేతల ప్రమేయంపై తీవ్రస్థాయిలో విమర్శలు

నేరుగా స్టాక్ పాయింట్లు, డీలర్లతో డీలింగ్

పగలు రాత్రి తేడా లేకుండా పలుచోట్ల డంపింగ్

సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్: సింగనమల నియోజకవర్గం నార్పల మండలంలో రేషన్ మాఫియా రెచ్చిపోతుంది. ఎక్కడికక్కడ డైరెక్ట్ గా స్టోర్లతోనూ స్టాక్ పాయింట్ తోనూ ములఖత్ అవుతూ పేదలకు అందాల్సిన చౌక బియ్యాన్ని యదేచ్ఛగా అక్కడక్కడ డంపింగ్ చేస్తూ ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నర న్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులకు సరఫరా అయ్యే రేషన్ బియ్యం దళారులు, వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. తక్కువ తూకలతో జరిగే దోపిడీ ఒకవైపు, ప్రజలను మాయ చేసి స్టోర్ డీలర్లు, ప్రజల వద్ద నుండి దళారులు బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి అక్కడి నుండి వ్యాపారుల ద్వారా

మిగతా 03 ▸▸




## దోమల వ్యాప్తి నియంత్రణకు... పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల వ్యాప్తి తగ్గి డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉండదని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. శుక్రవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని డాక్టర్ పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ పావని మాట్లాడుతూ పగలు కుట్టే టైగర్ దోమ కాటు వలన డెంగ్యూ జ్వరం వస్తుందని గుర్తు చేశారు. ఉన్నట్టుండి అధిక జ్వరం, కాళ్లు, కీళ్లు, కండరాల నొప్పులు, ఒంటిపై ఎర్రటి దద్దుర్లు రావడం, వాంతి రావడం లాంటి బ్రాంతి కలగడం, కన్నులు ఎర్రబడి కనుగుడ్లు అటు ఇటు తిప్ప లేకపోవడం లాంటివి డెంగ్యూ లక్షణాలుగా గుర్తు చేశారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ వారానికి ఒకరోజు డ్రైడే పాటించాలని తెలిపారు. ఇంటి పరిసరాల్లో అనవసరమైన నీటి నిల్వలు ఉండకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెర, గుడ్ నైట్, ఆల్ అవుట్ లాంటివి వినియోగించాలని వివరించారు. డెంగ్యూ బాధితులు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే చికిత్స పొందాలని అర్హత లేని వైద్యుల వద్దకు వెళ్ళరాదని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామంలోడెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు సునీత, కుమారి భాయ్, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, గౌస్ పీరా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నరెంద్రమోడీ, చంద్రబాబు ఆశయ సాధనలో భాగస్వాములవుతాం : సిఈఓ



గుత్తి, మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అశయ సాధనలో భాగస్వామ్యుల వుతామని రెన్యూ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ఈరోజు కొత్త శకానికి నాంది పలికాం. విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, ప్రగతిశీల పాలన, ధృడమైన సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందుకు దూసుకు వెళ్తోంది. ఎపి అద్భుతమైన ట్రాన్స్ మిషన్ కనెక్టివిటీ, సౌర, పవన వనరులను సమృద్ధిగా కలిగి ఉంది. ఇక్కడ రూ.22వేల కోట్లతో ఏర్పాటుచేస్తున్న ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ భారతదేశంలోనే అతిపెద్దది. ఈ ప్రాజెక్టు ద్వారా 10వేలమందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఈ ప్రాజెక్టు తమదిగా భావించి స్థానిక రైతాంగం సహకరించాలి. మేం స్థాపించే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ వల్ల యావత్ ప్రపంచం ఎపి వైపు చూస్తోందని సుమంత్ సిన్హా అన్నారు.

## ప్రతి నియోజకవర్గానికి నాలుగు గురుకుల పాఠశాలలు నిర్మించాలి


### పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్




కనేకల్లు, మేజర్ న్యూస్ : అంబేద్కర్ గురుకులాలలో సీట్లు పెంచాలని ప్రతి నియోజకవర్గానికి నాలుగు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని పీడీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అన్నీ తరగతులకు సీట్లు పెంచాలన్నారు. నియోజకవర్గం కు రెండు, లేదా మూడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లయితే పేద, మధ్య తరగతి విద్యార్థులు సంఖ్య తగ్గుతుంది కాబట్టి ఈ కూటమి ప్రభుత్వాన్ని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తున్నాం, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీ కరం చుడుతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం, ఈ కార్యక్రమం లో పీడీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మండలం కార్యదర్శి మహీంద్రా, నాయకులు ఆనంద్ రాజు, కృష్ణ, సుబ్బు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం వైపే తీర్పు..

మొదటి పేజీ తరువాయి


IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI

ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే... అనంతపురం జిల్లా, రాప్తాడు నియోజకవర్గం, గంగల కుంట పొలం సర్వేనెంబర్ 78/3 లోని ఆరు ఎకరాల 20 సెంట్లు. చికిచెర్ల నారాయణరెడ్డి అనే అతని నుండి 1997లో ఎకరా 15000 చొప్పున 6.20 ఎకరాలకు గాను అక్షరాల 93 వేల రూపాయలు రాప్తాడు కు చెందిన నీరు కంటే పుల్లమ్మ, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి అక్క చెల్లెలు 1997 లో కొన్ని అగ్రిమెం ట్ చేయించుకున్నారు. రిజిస్ట్రేషన్ కు రూ,వెయ్యి రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అమ్మిన వారిని కోరగా వారు రాకుండా సవాలక్ష కారణాలు చెబుతూ రావడం జరిగింది ఈ తరుణంలోనే దీంతో చేసేదేమీ లేక కోర్టును ఆశ్రయించారు. జిల్లా కోర్టు సైతం వారీ వైపే మొగ్గుచూపి 2012లో కోర్టు ద్వారా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చింది. అయినా ఆ భూమి తమదేనని పెద్ద నారాయణరెడ్డి కుమారుడు ఇబ్బందులకు గురిచేశాడు. దీంతో మళ్ళీ వాళ్ళు కోర్టును ఆశ్రయించారు. 2022లో మళ్ళీ కోర్టు వారికీ భూమిని స్వాధీన పరిచింది. అయినా ఆ భూమి అమ్మిన వారు దుర్బుద్ధితో అప్పుటీ స్థానిక రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి రీ సర్వేలో వారి పేరుని నమోదు చేయించుకున్నారు. దీంతో మళ్లీ వారు జిల్లా రెవెన్యూ అధికారిని ఆశ్రయించగా రికార్డులు పరిశీలించి న్యాయంగా ఉన్న అక్క చెల్లెమ్మలకే ముటేషన్ చేయమని ఆర్డర్ పాస్ చేశాడు. అయినా అమ్మిన భూమిని వదులుకునే ప్రసక్తే లేదని నారాయణ రెడ్డి కుమారుడు హైకోర్టును ఆశ్రయించడం , హైకోర్టు సైతం రైతు బిడ్డలైనా అక్క చెల్లెమ్మల వైపే న్యాయం ఉందని ఆ కోర్టు సైతం వారికే ముటేషన్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆ రైతు బిడ్డలైనా అక్కా చెల్లెమ్మలు కుటుంబ సమేతంగా తమ పరమైన సాగు భూముల్లోకి చేరుకొని మేజర్ న్యూస్ తో ఆనందం వ్యక్తం చేశారు.

### న్యాయస్థానంపై మరింత నమ్మకం పెరిగింది నీరుగంటి పుల్లమ్మ..

అన్యాయం జరిగిందని న్యాయం కోసం పోరాడే నిజమైన బాధితులకు న్యాయస్థానాలు ఎల్లవేళలా అండదండగా ఉంటాయన్నది మరోసారి నిరూపితమైందని, తమ విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు న్యాయస్థానాలపై మరింత నమ్మకాన్ని పెంచిందని నీరుగంటి పుల్లమ్మ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.








## రాయలసీమను అభివృద్ధి చేస్తాం : మంత్రి నారా లోకేష్

**భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి రెన్యూ**

**8నెలల వ్యవధిలోనే క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించాం**

**సోలార్, విండ్ పవర్ ల ఏర్పాటుకు రాయలసీమ ప్రాంతం అనుకూలం - రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**గుత్తి, మేజర్ న్యూస్** : రాయలసీమ అభివృద్ధి చేస్తామని చేప్పడానికి రెన్యూపవర్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు మేం వేస్తున్న పునాదిరాయి లాంటిదని భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి లాంటిదని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మండలంలోని బేతాపల్లి గ్రామ శివారులో రెన్యూ పవర్ సంస్థ స్థాపించనున్న రూ.22వేలకోట్ల విలువైన 4.8 గిగావాట్ల హైబ్రిడ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు కంపెనీ సిఈఓ సుమంత్ సిహ్నా అద్వర్యంలో మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్లు భూమి పూజ చేశారు. ఈ కార్యాక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేష్ కు సిఈఓ సుమంత్ సిహ్నా, కలెక్టర్ డా.వినోద్ కుమార్, పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రెన్యూ పవర్ వారి పునరుత్పాదక ఇంధన సముదాయ ప్రారంభోత్సవం. సాహసోపేతమైన నిర్ణయానికి, స్థిరమైన ప్రగతికి చిహ్నం అన్నారు. రూ.22వేల కోట్ల పెట్టుబడితో చేపట్టే ఈ ప్రాజెక్ట్ గ్రిడ్‌లకు శక్తినివ్వడమే కాకుండా నిరుద్యోగ యువత ఆశయాలకు ఆజ్యం పోస్తుంది, రేపటి వెలుగుకు దారి చూపుతుంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు- ఇది ఒక ఉద్యమం. ఈ రోజు మన కలలకు, భవిష్యత్ తరాలకు వారధి లాంటిది.

**రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో దూసుకు పోతున్నాం :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనిక నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అయిదేళ్ల విరామం తర్వాత సమర్ధవంతమైన పనితీరుకు ప్రతీకగా రూపాంతరం చెందుతోంది. భారతదేశ పునరుత్పాదక పటంలో తిరిగి చేరడం కాదు, రెన్యూవబుల్ ఎనర్జీలో సరికొత్త మ్యాప్ లను రూపొందిస్తున్నాం. అనంతపురం రెన్యూ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ రెండు దశల్లో నిర్మితమవుతుంది. తొలిదశలో రెన్యూ సంస్థ 587మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యంగల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యంగల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సముదాయం పెద్దఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది.

**త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచి తెస్తాం :** త్వరలో కర్నూలుకు హైకోర్టు బెంచి తీసుకువస్తాం, బెంచి ప్రారంభానికి ప్రధాని మోడీజీని రాయలసీమకు తెస్తాం. ఎంతో పనివత్తిడిలో ఉన్నప్పటికీ ఇటీవల అమరావతి పనుల పునఃప్రారంభానికి రాష్ట్రానికి వచ్చారు. ఎపి ప్రజల అన్ని కోర్కెలను మోడీజీ తీరుస్తున్నారు. తాము దావోస్ వెళ్లినపుడు రాయలసీమలో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటుచేసేందుకు సుమంత్ సిన్హా హామీ ఇచ్చారు. టిసిఎస్, టాటా ఎనర్జీ సంస్థలను నెలకొల్పేందుకు టాటా ఛైర్మన్ చంద్రశేఖరన్ అంగీకరించారు. పెద్ద పరిశ్రమల రాకకు చంద్రబాబు బ్రాండే కారణం టిసిఎస్ వంటి ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రానికి రావడానికి ఆ బ్రాండే కారణం. రాష్ట్రంలో యువతకు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యసాధనలో భాగంగానే ఈరోజు రెన్యూ ప్రాజెక్టును తెచ్చాం. దీనిద్వారా 10వేలమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఇక్కడ తయారయ్యే విద్యుత్ కేవలం మన రాష్ట్రానికేగాక యావత్ దేశానికి అందుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**పారిపోయిన పరిశ్రమలన్నీ తిరిగి వస్తున్నాయ్ :** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ దావోస్ లో రెన్యూ ఛైర్మన్ తో చర్చలు జరిపి ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ ఇక్కడకు వచ్చేలాచేశారు. ప్రకాశం జిల్లాలో ఇటీవల రిలయన్స్ సంస్థ 65వేల కోట్ల విలువైన సిబిజి ప్లాంట్లకు శ్రీకారం చుట్టింది. ఇక్కడ రెన్యూ సంస్థ ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ వల్ల రైతులు, యువతకు మేలు జరుగుతుంది. సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తిచేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలని మంత్రి రవికుమార్ రెన్యూ సంస్థకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెన్యూ సోలార్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యం.శివప్రసాద్, రెన్యూ సర్వీసెస్ బిజినెస్ అండ్ విండ్ ప్రాజెక్ట్స్ సి ఓ ఓ మరియు గ్రూప్ ప్రెసిడెంట్ బలరామ్ మెహతా, కళ్యాణ్ దుర్గం ఆర్డీవో వసంత బాబు, గుత్తి తహసిల్దార్ ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత ఆశయాలకు ఆజ్యం : ఎమ్మెల్యే



**గుత్తి, మేజర్ న్యూస్** : ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువత అశయాలకు రెన్యూ సంస్థ అజ్యం పోస్తుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మండలంలోని బేతాపల్లి గ్రామ శివారులో రెన్యూ పవర్ సోలార్ సంస్థ ఎర్పాటు చేసిన భూమి పూజ శంకుస్థాపన విచ్చేసిన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రెన్యూ సంస్థ బేతాపల్లి గ్రామానికి రావడం ఈ ప్రాంత రైతుల అదృష్టం అన్నారు. ఎకరాకు 35వేల వరకు కౌలు రూపంలో రైతులకు రావడమేగాక వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని చంద్రబాబు, లోకేష్ రెన్యూ సంస్థను ఇక్కడకు రప్పించారు. ప్రస్తుతం 2వేల ఎకరాల్లో కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తున్నారు, దీనిని 5వేల ఎకరాల వరకు విస్తరించే అవకాశం ఉందని తేలిపారు. రైతులు, స్థానిక యువత ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచేసేందుకు సహకారం అందించాలని కోరారు. రెన్యూ పవర్ సోలార్ సంస్థకు రైతుల భూముల సేకరించిన పృద్వీ, ప్రకాష్, రాజా, రమేష్ ను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్ధివలి, అసుపత్రి కమీటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, నాయకులు ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# మాకొద్దు..

▸▸ మొదటి పేజీ తరువాయి

### నిజా నిజాలు తెలేదెన్నడు...

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా కొనసాగుతున్న హాస్టల్ వ్యవహారంపై రోజుకు ఒక వ్యవహారం బయటపడుతున్న నేపథ్యంలో కనీసం ఈ సమస్యను పరిష్కరించడంలో ఉన్నతాధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఉన్నతాధికారుల కనుసన్నలలో మొత్తం వ్యవహారం ఉండడమే ప్రధాన కారణం అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు ఈ వ్యవహారంలో భారీ మొత్తంలో నగదు చేతులు మారినట్లు తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారంలో పెద్ద తలకాయలు బయటికి వస్తాయని భయంతో ఎలాంటి విచారణ లేకుండా గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారాన్ని చెక్కబెట్టేందుకు తీవ్రమైన ప్రయత్నాలు సాగిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు.

ఇందులో భాగంగానే కమిటీని నియమించిన కమిటీ సభ్యులు కనీసం విచారణ కూడా చేయకుండా తమ పదవులకు సైతం రాజీనామా చేశారు. ఈ వ్యవహారంలో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు ఉద్యోగిని (ఆమెకు కళాశాలకు ఎలాంటి సంబంధం లేకపోయినా) మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టినట్లు విమర్శిస్తున్నారు. ఆమెను కనీసం విధుల నుంచి తొలగించకుండా ఆమె నుంచి మొత్తం వ్యవహారాన్ని ఇతరులకు కేటాయించకుండా ఇప్పటికీ మొత్తం వ్యవహారాన్ని ఆమె చెక్కదిద్దడంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఫిర్యాదు చెయ్యలేదు ఎందుకు

భారీ మొత్తంలో నగదు స్వాహా అయినా నేపథ్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించిన ఉన్నతాధికారులు ఇప్పటివరకు కనీసం ఈ అంశానికి సంబంధించి పోలీస్ స్టేషన్లో ఎలాంటి ఫిర్యాదు చేయకపోవడం ఏకంగా జిల్లాలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి పర్యటిస్తున్న అదేవిధంగా రాష్ట్ర గవర్నర్ జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో కూడా కనీస భయం లేకుండా వారు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర దిమారం రేపుతోంది..

ప్రస్తుతం ఈ అంశానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా చర్చ కొనసాగుతున్న నేపథ్యంలో ఇప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ మెడికల్ కళాశాల వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇందులో కీలకంగా వ్యవహరించాల్సిన సదరు వైస్ ప్రిన్సిపల్ తన పదవికి శుక్రవారం రాజీనామా చేయడంతో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. పెద్ద తలకాయలు ఉండడంతో ఈ వ్యవహారాన్ని గుర్తుపెట్టు కాకుండా చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

## రూ.48 లక్షల విలువచేసే 45.5 తులాల బంగారు నగలు, 2.275 వెండి స్వాధీనం

### అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేసిన కనేకల్లు పోలీసులు

### తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** పలు కేసుల్లో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాలను కళ్యాణ్ దుర్గం డిఎస్పి రవిబాబు పర్యవేక్షణలో రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ కనేకల్ ఎస్సై నాగమధు ఆధ్వర్యంలో కనేకల్ క్రాస్ వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ లో భాగంగా నిందితుడు పీట్ల గంగాధర సాంబ, కమ్మానుచెట్ల వీధి, కళ్యాణదుర్గం పోలీసులు అరెస్టు చేశారు వీరి వద్ద 48 లక్షల విలువ గల 45.5 తులాల బంగారు. 2.275 వెండి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కనేకల్ ఎస్సై నాగమధు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ అరెస్టు అయిన పీట్ల గంగాధర సాంబ పాత నేరస్తుడు. జూదం, క్రికెట్ బెట్టింగ్, తదితర వ్యసనాలకు అలవాటు పడ్డాడు. ఈ వ్యసనాలు తీర్చుకునేందుకు చోరీలు ఎంచుకున్నాడు అన్నారు. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తాడు. ముందుగా తాళం వేసిన ఇళ్ల వద్ద పగలు లేదా రాత్రి వేళ రెక్కీ నిర్వహించి ఎవరూ లేని అనువైన సమయంలో సదరు ఇంటి తాళాలు పగులగొట్టి ఆ ఇంట్లో దాచిన విలువైన ఆభరణాలు, వస్తువులు ఎత్తుకెళ్లడం ఇతను పరిపాటిగా పెట్టుకున్నాడు. సదరు దొంగ సొత్తును కర్నాటకకు తీసికెళ్లి వచ్చిన డబ్బుతో ఇతనికున్న వ్యసనాలు, జల్సాలకు ఖర్చు చేస్తాడు అన్నారు. 8 కేసుల్లో అరెస్టు, రికవరీ చేసామన్నారు కనేకల్ పోలీసు స్టేషన్- 2 కేసులు, రాయదుర్గం యుపిఎస్ - 1, కళ్యాణదుర్గం 1, అన్నమయ్య జిల్లా రాయచోటి 1, అనంతపురము రూరల్ 2, అనంతపురము 1లో -1 8 కేసులు. పాతవి 40 కేసులు ఇతనికి మైనార్టీ తీరినప్పటి నుండి ఇప్పటి వరకు చోరీలకు పాల్పడుతూ వచ్చాడు. కళ్యాణదుర్గం టౌన్, శెట్టూరు, బెళుగుప్ప, గుత్తి, యాడికి, అనంతపురము, రాప్తాడు, గోరంట్ల, గాండ్లపెంట, బ్రహ్మసముద్రం, కదిరి, ముదిగుబ్బ, ఉరవకొండ, విడపనకల్, కర్నూల్ జిల్లా పెద్దకోటపల్లి, డోన్, ఆళ్లగడ్డ, నందికోట్కూరు, కడప జిల్లాలో పులివెందుల, జమ్ములమడుగు, తిరుపతి జిల్లా పాకాల మరియు తెలంగాణ రాష్ట్రంలోని కొత్తకోట, వికారాబాద్, అమ్మనగల్లు, షాద్ నగర్, పరిగి, ఘట్కెసర్నారాయనపేట జిల్లా నారాయణపేట టౌన్ కర్ణాటక రాష్ట్రం దావణగేరి జిల్లా జగలూరు, బళ్ళారి టౌన్ పోలీసు స్టేషన్, తదితర ప్రాంతాలలో ఇళ్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. సదరు పోలీసు స్టేషన్లలో సుమారు 40 కేసులు నమోదయ్యాయన్నారు. పలు కేసుల్లో నిందితుడిగా ఉంటూ పదుల సంఖ్యల దొంగతనాలకు పాల్పడిన పీట్ల గంగాధర్ ను పట్టుకోవడంలో కళ్యాణదుర్గం డిఎస్పీ రవి బాబు ఆధ్వర్యంలో చాకచక్యంగా పట్టుకున్న రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ మరియు కనేకల్ ఎస్సై వై నాగమధు, బొమ్మనహాల్ ఎస్సై శ్రీ నబిరసూల్ మరియు వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బి చంద్రమోహన్, అక్కులన్న, రామాంజినేయులు, గోపీనాథ్, సూర్యనారాయణ, సురేష్ బాబు జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

## ఉండబండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం భూముల కౌలుకు బహిరంగ వేలం



**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల పరిధి లో పాల్తూరు గ్రామ సమీపాన ఉన్న ఉండ బండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయం నందు దేవస్థానం కు సంబంధించిన భూములను రైతులుకు కౌలుకు ఇవ్వడానికి ఈ నెల 21, 22, 23వ తేదీలలో ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాల్తూరు, ఉండబండ, చీకుల గురికి, గడేకల్ గ్రామా లలో ఉన్న శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ భూములను రైతులుకు కౌలుకు చేసుకోవడానికి బహిరంగ వేలం వేస్తున్నామని, వేలము నందు పాల్గొనదలచిన ప్రతిపాటదారుడు వేలమునకు ముందుగా 1000 రూపాయలు డిపాజిట్ చెల్లించాలని, వేలంపాట ముగిసిన వెంటనే హెచ్చు వేలంపాటదారుడు వెంటనే డబ్బులు చెల్లించి రసీదు తీసుకోవాలని, పూర్తిగా డబ్బులు చెల్లించిన యెడల కట్టిన డిపాజిట్ డబ్బులను అపరాధము క్రింద జమ చేసుకొని సదరు భూమిని వెంటనే మరొకసారి వేలం వేస్తామని, దేవస్థానమునకు బాకీలు ఉన్నవారు లావాదేవీలున్నవారు వేలం నందు పాల్గొనరాదని, వేలంను వాయిదా వేయుటకు సరైన వేలం పాట రాని యెడల వేలమును రద్దు పరచడానికి దేవాదాయ శాఖాధికారులకు పూర్తి అధికారం ఉంటుందని, రైతులు భూములను కౌలుకు చేసుకుంటున్న సమయంలో మధ్యలో ప్రభుత్వం కౌలు భూములను అమ్మాలని ఉత్తర్వులు జారీ చేస్తే కౌలు భూమిని అమ్ముటకు దేవదాయ శాఖ అధికారులకు పూర్తి అధికారం ఉంటుందని, దేవస్థానం భూములును వేలం నందు హెచ్చు పాట దారులకు మూడు సంవత్సరాల మాత్రమే కౌలుకు ఇవ్వడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు.

## ఆటో బోల్తా.. ఒకరు మృతి

**పామిడి, మేజర్ న్యూస్:** మండలంలోని రామరాజుపల్లి సమీపాన 44వ జాతీయ రహదా రిపై ఆటో బోల్తా పడడంతో శైలు(15) మృతి చెందగా మరో నలుగురు గాయాల పాలయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు... ఉమ్మడి కర్నూలు జిల్లా ప్యాపిలి పట్టణానికి చెందిన శైలు, నాగేంద్ర, రాధమ్మ, మోక్షిత, సుదర్శన్ ఆటోలో ఉరవకొండ మండలం పెన్నఅహోబిళంకు బయలుదేరారు. సంఘటనాస్థ లానికి వచ్చేసరికి అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించబోయి ఆటో బోల్తా పడిందన్నారు. ఈ సంఘటనలో శైలు మృతి చెందగా మరో నలుగురు గాయాలపాలయ్యా రన్నారు. క్షతగాత్రులను హుటాహుటిన గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథ మచికిత్స అనంతరం క్షతగాత్రులను మెరుగైన చికిత్సకు అనంతపురం ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్డిటిని కాపాడుకుందాం.. సేవ్ ఆర్డిటి

### చోళసముద్రం సర్పంచ్ వడ్డే రమాదేవి

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామం నందు శుక్రవారం రోజున ప్రజలంతా స్వచ్ఛందంగా రాజకీయ పార్టీలు కు అతీతంగా ఆర్ డి టి ని కాపాడుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ వడ్డే రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలో ప్రతి గ్రామంలోను ఆర్ డి టి స్వచ్ఛందంగా సేవలను అందించిన విషయం అందరికీ విదేయతమేనని, నిరుపేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవ అందించిందని ఆర్ డి టి సంస్థ యొక్క సేవలు ఎన్నటికి మరువలేనని అందువల్ల ఆర్డిటి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆర్డిటి సేవ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్పంచ్ వడ్డే రమాదేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెచ్చిపోతున్న రేషన్ మాఫియా!

▸▸ మొదటి పేజీ తరువాయి

కర్ణాటక ప్రాంతంలోని మిల్లులకు తరలించడం మరో మోసం. ప్రతి నెల రూ, లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారన్న భహిరంగ ఆరోపణలు ఉన్నాయి. నార్పల మండలంలో రేషన్ అక్రమాదారులు ఇంత బరితెగించి వ్యవహారిస్తున్నప్పటికీ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ అక్రమ దందాకు అండ దండలుగా కొందరు స్థానిక నాయకులు, ఒక కానిస్టేబుల్, ఒక రెవెన్యూ ఉద్యోగి ఉన్నట్లు సమాచారం. రేషన్ అక్రమ దందా వ్యవహారంలో ఇంకా ఎవరెవరు పాత్రదారులు, సూత్రదారులు ఉన్నారో మరొక కథనంలో అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియాల్సి ఉంది.

## జాతీయస్థాయి సెపక్ తక్రా పోటీల్లో... అనంత జిల్లా క్రీడాకారులకు కాన్సా పథకాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తొలిసారి ఇండియాలో జాతీయస్థాయి సెపక్ తక్రా పోటీల్లో అనంత జిల్లా నుంచి ఐదుగురికి క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమని జిల్లా సెపక్ తక్రా సంఘం అసోసియేషన్ చైర్మన్ సప్తగిరి మల్లికార్జున, ప్రెసిడెంట్ షాహిన్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో గెలుపొందిన క్రీడాకారులకు జ్ఞాపికలతో సత్కరించారు. బీహార్ రాష్ట్రం పాట్నాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన కే లో ఇండియా సెపక్ తక్రా జాతీయస్థాయి క్రీడ పోటీల్లో ఆంధ్ర జట్టు తరపున అనంత జిల్లా నుంచి ఎస్ అమృత, సీ మానస, కే పవిత్ర, ఏ సురేఖ, కే సుస్మిత ఎంపికై పాల్గొన్నారు. ఇందులో భాగంగా మే ఐదవ తేదీ నుంచి 10 వరకు జరిగిన పోటీల్లో పాల్గొన్న ఆంధ్ర జట్టు రాజస్థాన్, బీహార్, కేరళ జట్లపై విజయం సాధించి కాన్సే పథకం సాధించారు. జాతీయస్థాయి సెపక్ తక్రా క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అనంత జిల్లా క్రీడాకారులను సంఘం ప్రతినిధులు అభినందించారు.

## నేడు బెలుగుప్ప మండలంలో విద్యుత్ కు అంతరాయం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో బ్రాహ్మణపల్లి సబ్ స్టేషన్ బెలుగుప్ప సబ్ స్టేషన్ నందు శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారి గంగాధర్ గుప్తా తెలిపారు. ఈ రెండు సబ్ స్టేషన్లలో మరమ్మత్తులు పనులు ఉండటం వల్ల విద్యుత్తుకు అంతరాయం ఏర్పడిందని దీనిని మండల ప్రజలు గమనించగలరని ఏఈ తెలిపారు.

## బాల్య వివాహాలపై కిశోర బాలికలకు అవగాహన

### శ్రీ రంగాపురంలో కిశోర వికాసం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** వేసవి సెలవుల్లో కిశోరి బాలికల్లో సామాజిక అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి ఏ సిడిపిఓ ఎల్లమ్మ తెలిపారు అనంతరం మాట్లాడుతూ పోషకాహారం ఆరోగ్యానికి మార్గం, చక్కని ఆరోగ్యంచక్కెరతో దూరం, ఆకుకూరలు పండ్లు ఆరోగ్యానికి పునాదులు, సమతూలా హారం తీసుకోండి సంపూర్ణ ఆరోగ్యం పొందండి, ప్రతిరోజు మునగాకు వాడండి రక్తహీనతను నివారించండి రక్తహీనతను నివారిద్దాం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా నిలుపుదాం అన్నారు. అలాగే బాల్య వివాహాలు చేసుకుంటే చట్టారీత్యా చర్యలు తీసుకుంటారని ఆరోగ్యరీత్యా ఇబ్బందులు ఎదురవుతాయని పుట్టే పిల్లలు అనారోగ్యాలతో పుడతారని, ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు బాల్యవివాహాలకు చేయడానికి ప్రయత్నిస్తే 1098 కి టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సురేఖ ఏ డబ్ల్యు డబ్ల్యు సత్యవతి, సునీత ఆశా వర్కర్ల తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శనుడి సుపరిపాలనలో జేఎన్టీయూఏ







ఉన్నత విద్యలో సుదీర్ఘ అనుభవం కలిగిన సుదర్శనుడి పాలనలో జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ప్రగతి పథాన పరుగులు పెడుతోంది. జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో సివిల్ ఇంజనీరింగ్ ఆచార్యుడిగా మొదలైన విశ్వవిద్యాలయం ఉపకులపతిగా అత్యుత్తమ సేవలు అందించే వరకు సాగుతోంది. డిప్యూటీ వార్డెన్‌గా.. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్గా.. స్టూడెంట్ యూనియన్ కోఆర్డినేటర్ గా.. హానరి సెక్రటరీ ఫర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్, వైస్ చైర్మన్ ఆఫ్ జేఎన్టీయూ సీఈఏ అల్యూమిని అసోసియేషన్, ప్రాజెక్ట్ ఇంజనీర్, హెడ్ ఆఫ్ చీఫ్ ఇంజనీరింగ్ డెవలప్మెంట్, డైరెక్టర్ బికార్డ్ ఆఫ్ జేఎన్టీయూ హైదరాబాద్, జేఎన్టీయూ సి ఈ అనంతపూర్ వైస్ ప్రిన్సిపాల్, జేఎన్టీయూఏ డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ, జేఎన్టీయూఏ రెక్టార్, ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి డైరెక్టర్, జేఎన్టీయూఏ ఇన్చార్జ్ విసిగా విజయవంతమైన విధులు నిర్వర్తించిన ఆచార్య హెచ్. సుదర్శన్ రావు సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నియమితులయ్యారు.

- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో జేఎన్టీయూఏ వీసీగా నియామకం..
- టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆసియా ర్యాంకింగ్స్ ఆంధ్రాలోనే అగ్రస్థానం..
- నేడు పండుగ వాతావరణంలో 14వ స్నాతకోత్సవం...

ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న అతిరథ మహారథులు..

- గౌరవ అతిథులుగా హాజరుకానున్న విశ్వవిద్యాలయాల కులపతి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,
- పూర్తయిన ఏర్పాట్లు.. రిహార్సల్స్ లో పాల్గొన్న ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**

బోధనలో.. పాలనలో విశేష అనుభవం కలిగిన సుదర్శనుడి సుపరిపాలనలో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అభివృద్ధి పథాన పరుగులు పెడుతోంది. జాతీయ అంతర్జాతీయ సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యోగ మేళాలు నిర్వహించి పెద్ద సంఖ్యలో జేఎన్టీయూఏ విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేలా ఉపకులపతి చేస్తున్న కృషి అభినందనీయం.

### టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రచురించే ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో ఆంధ్రాలోనే అగ్రస్థానంలో నిలిచిన జేఎన్టీయూఏ..

టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రచురించే ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆంధ్రాలోనే అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు అందరి సమన్వయంతో చేసిన విశేష కృషికి ఫలితం లభించింది. 2025వ విద్యా సంవత్సరానికి గాను అద్భుతమైన ప్రతిభను కనబరచి 251-300 బ్యాండ్‌లో నిలిచింది. ది ఆసియ యూనివర్సిటీ ర్యాంకింగ్ 18 పనితీరు సూచికలను పరిగణలోకి తీసుకొని ర్యాంకులను నిర్ణయిస్తుంది. ఈ సంవత్సరం ప్రచురించిన ర్యాంకులలో 251 300 బ్యాండ్ లో నిలిచి ఆంధ్రప్రదేశ్ నుంచి అగ్రస్థానం దక్కించుకుంది. యూనివర్సిటీ పనితీరు పట్టికలు, బోధన, పరిశోధన, జ్ఞాన బదిలీ, అంతర్జాతీయ దృక్పథం అంశాలపై క్షేత్రస్థాయిలో నిపుణుల ద్వారా అభిప్రాయాలు సేకరిస్తుంది. ఆ తర్వాత క్షేత్రస్థాయిలో తనిఖీల ద్వారా ర్యాంకులను నిర్ణయిస్తుంది.

### గౌరవ అతిథులుగా హాజరుకానున్న విశ్వవిద్యాలయాల కులపతి, రాష్ట్ర గవర్నర్

### అబ్దుల్ నజీర్

నేడు జేఎన్టీయూఏ ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరగనున్న జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విశ్వవిద్యాలయాల కులపతి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, హాజరుకానున్నారు.



### విసి చొరవతో సాకారం అవుతున్న విద్యార్థుల కల..

ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న ఏ విద్యార్థికైనా పట్టాను, తన ప్రతిభకు చిహ్నంగా అందించే బంగారు పథకాన్ని రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అందుకోవడం అన్నది ఓ మధుర స్వప్నం. అలాంటి వందలాది విద్యార్థుల కలలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని సాకారం చేయబోతున్నారు. కులపతి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, చేతులమీదుగా పట్టాలను పథకాలను అందుకోబోతున్న విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి.

## 40,109 మంది విద్యార్థులకు పట్టాలు..

### 41 బంగారు పతకాలు అందజేత.. ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు..

జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవ వేడుకల్లో భాగంగా 40,109 పట్టాలు అందజేయనున్నట్లు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య సంక్రాంతి కృష్ణయ్య తెలిపారు. 30,017 అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ, 9,564 పోస్ట్ గ్రాడ్యుయేట్, 361 డాక్టర్ ఆఫ్ ఫార్మసీ డిగ్రీ, 167 డాక్టరల్ పి. హెచ్.డి డిగ్రీస్, అండర్ గ్రాడ్యుయేట్ విభాగం లో 40, పోస్ట్ గ్రాడ్యుయేట్ విభాగం లో 1 గోల్డ్ మెడల్ అందించనున్నారు. నంద్యాలకు చెందిన పూజిత్ రెడ్డి 6, తయ్యూరు సుప్రజ 4 గోల్డ్ మెడల్స్ సాధించడం ఉపకులపతి అభినందనలు తెలిపారు.



## సూర్య ప్రభ వాహనంపై నారసింహుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సూర్య ప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాచార్యులు పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఉదయాన్నే సుప్రభాత సేవ, మహాభిషేకం, స్వామివారికి సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, భాజా భజంత్రీల నడుమ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లి సూర్యప్రభ వాహనంపై



కొలువు దీర్చారు. అర్చకులు గుండురావు సతీ సమేత స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామివారిని ఆలయ తిరువీధుల వెంబడి ఊరేగించారు. నారసింహుడు సూర్యప్రభ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. సూర్య ప్రభ వాహనోత్సవానికి ఉభయ దాతలుగా అనంతపురానికి చెందిన ఎం. నారాయణ స్వామి, వారి కుమారులు వ్యవహరించారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి లక్ష్మీ వల్లభుడు ఐరావత వాహనంపై విహరించారు. శ్రీవారి వాహనోత్సవాన్ని బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి, కర్నూలు జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ పాండురంగారెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నివారించండి..



నార్పల,మేజర్ న్యూస్ :నార్పల మండలం నడిమిదొడ్డి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం లో సీడీపీఓ భారతి ఆదేశాల మేరకు కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపెయిన్ నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ సునాలిని తెలియ జేశారు. అనంతరం పోస్టర్లను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. బాల్య వివాహాల వలన కలిగే దుష్పరిణామాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కళావతి,శ్రీదేవి, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## 19న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం రూరల్ కమిటీ ఎన్నికలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం రూరల్ సంఘ ఎన్నికలు ఈనెల 19వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలోని సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణ అధికారిగా జిల్లా సహాధ్యక్షులు వేణుగోపాల్ , సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కేసీ నాగరాజులను నియమించడం జరిగిందన్నారు. ఆసక్తి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నికల్లో పాల్గొనాలని సూచించారు.

## షిరిడి సాయి దేవాలయానికి కార్పెట్లు వితరణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం తపోవనంలోని శివశక్తి సాయి దేవాలయంలో భక్తులకు పూజారు లకు వినియోగించుకోవడానికి కార్పెట్లను మ్యాట్లను ఈ దినం సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ ఆలయ ధర్మకర్త శ్రీరాములు వారి కుమారుడు దేవేంద్ర నాథ్ కు అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ దేవాలయంలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భక్తులు వినియోగించుకునే కొరకు కార్పెట్లను అందజేశామని లీవీటి కొనుగోలుకు పోలీస్ వెల్ఫేర్ కాంప్లెక్స్ లోని శ్రీ రాఘవేంద్ర సూపర్ మార్కెట్ యజమాని నిచ్చెనమెట్ల రాఘవేంద్ర మరియు వారి సతీమణి శ్వేతా రాఘవేంద్ర ఆర్థిక సాయం చేశారని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు తెలియజేశారు.

## డెంగ్యూపై అవగాహన



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి అలేఖ్య ఆధ్వ ర్యంలో డెంగ్యూ వైరస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. మండల పరిధిలో గుండా ర్యాలీ నిర్వహించి ప్రజలకు డెంగ్యూ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మండల వైద్య అధికారిని అలేఖ్య మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రత తో అనారోగ్యం చేయకూడదు. జ్వరం, తలనొప్పి, అలసట, వాంతులు, విరేచనాలు, రక్తస్రావం తదితర సమస్యలు ఎదురైతే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి తగిన చికిత్స పొందాలన్నారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ రామచంద్ర రెడ్డి. సూపర్వైజర్ సుధా కర్, మలేరియా సూపర్వైజర్ మహబూబ్ బాషా, టీబి సూపర్వైజర్ అక్క య్య, హెల్త్ అసిస్టెంట్లు సూర్యనారాయణ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఏఎన్ఎం అమ్ములు, సరస్వతి, యోగి, మంజుల, షరీఫ్, రాధ, భాగ్యమ్మ, రోజా మని, ఈశ్వరమ్మ, వనజ, ఆశా కార్యకర్తలు, లక్ష్మీ నారాయణమ్మ, సుజాత, ఉమాదేవి, నారాయణమ్మ, పి హెచ్ ఎన్ భారతి లతోపాటు పలువురు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరం సోకకుండా జాగ్రత్తలు పాటించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రాణాంతకరమైన డెంగ్యూ జ్వరం సోకకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మండల వైద్య అధికారిని డా. కీర్తన సూచించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా యల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని కీర్తన ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి నీటిలో పెరిగే ఏడిస్ దోమ పగటిపూట కుట్టడం వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని, ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. డ్రమ్ములు, కుండలు ట్యాంకులు పై మూతలు కప్పి ఉంచాలని ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మి నారాయణమ్మ సూపర్ వైజర్లు ఎస్ రాము, ఎస్ విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ హరికృష్ణ, స్టాఫ్ నర్సులు సుందర్ రాజు, రేష్మ , బ్లెస్సి, నాగేశ్వరమ్మ దిలీప్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### దోమకాటు.. పెనుముప్పు

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ నాగేంద్ర నాయక్ - జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీ**



కదిరి, మేజర్ న్యూస్: దోమకాటు పెను ముప్పని, చిన్నప్రాణా లకు పెను ప్రమాదమని ప్రతి ఒక్కరు దోమకాటుకు దూరంగా ఉండాలని డి ఎం అండ్ హెచ్ ఓ నాగేంద్ర నాయక్ సూచించారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుంచి వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రధాన కూడళ్లలో కొనసాగించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు డెంగ్యూ బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలి అనేది ప్రభుత్వ సిద్ధాంతమని ప్రకటించారు. డెంగ్యూ జ్వరం సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సైతం ప్రజలకు అవగాహన కల్పించారు. మన ఇళ్లలోనే నీటి తొట్టెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లార్వా పుట్టకుండా నివారించాలని, ఇప్పటి లార్వా రేపటి దోమ.. దోమ పుట్ట కూడదు పుట్టకూడదు.. అని తెలిపారు. మన ఆరోగ్యం మన చేతులలో ఉంది.. రాత్రివేళ వేపాకు పొగ.. దోమలకు సెగ అని.. నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. దోమ కుట్టకుండా ఉండేందుకు పొడవుగా ఉండే బట్టలు ధరించాలని, ఇంట్లో పాత టైర్లు రుబ్బురోలు ఇతర పనికిరాని వస్తువు లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ వీరమ్మ, హెడ్ నర్స్ లు, టీబీ యూనిట్ సిబ్బంది, ఎల్ టి ముస్తఫా, మలేరియా సబ్ యూనిట్ అధికారి దేవ్లా నాయక్, ఎంపీహెచ్ఎస్ శశిధర్, సచివాలయ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## "ఆపరేషన్ సింధూర్"ను పురస్కరించుకొని తిరంగా యాత్ర

**- మంత్రి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** భారత దేశం పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరలపై విజయవంతంగా నిర్వహించిన "ఆపరేషన్ సింధూర్" ను పురస్కరించుకొని పెనుకొండ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి పార్టీల నేతృత్వంలో తిరంగా యాత్ర ను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ చేపట్టారు. ఈ యాత్రలో భాగంగా పెనుకొండ ఎన్టీఆర్ సర్కిల్ నుండి దర్గా సర్కిల్ నుండి తెలుగు తల్లి సర్కిల్ వరకు ర్యాలీ గా వచ్చి అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద మంత్రి సవితమ్మ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు జాతీయ జెండాలు పట్టుకొని, నినాదలతో పాదయాత్రగా వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఈ తిరంగ యాత్ర చేపట్టడానికి గల ముఖ్య ఉద్దేశ్యం ఆపరేషన్ సింధూర్ ని విజయవంతం చేసిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రాణ త్యాగం చేసిన వీర జవాన్లకి శ్రద్ధాంజలి అర్పించి, దేశ భక్తిని ప్రోత్సహించటమే అని మంత్రి సవితమ్మ తెలిపారు. అదేవిధంగా ఈ యాత్ర చేపట్టడం ద్వారా భారత సైనికుల సాహసన్ని, ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం దృఢతను ప్రజలకు తెలియజేస్తుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయంతో దేశ భద్రతపై మన నమ్మకం మరింత బలపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, నియోజకవర్గ ముఖ్య ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి అద్భుత అందాలతో పోస్ట్‌కార్డ్..

**- పోస్ట్ కార్డుపై ఆలయంలోని 6 రూపాలు - తపాలా కార్డులను ఆవిష్క రించిన సిపిఎంజి ప్రకాష్**




లేపాక్షి మేజర్ న్యూస్ : శిల్ప కళారూపాలకు నిలయమైన లేపాక్షి ఆలయ చరిత్ర లోని ఆరు రూపాలను తపాలా పోస్ట్ కార్డు పై ముద్రించడం ఎంతో ఆనందంగా ఉందని ఎంతో ఆనందంగా ఉందని చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం లేపాక్షిలోని చేతన ఫంక్షన్ హాల్ లో నంది చిత్రంతో కూడిన శాశ్వత తపాలా ముద్రను, దుర్గ వీరభద్రస్వామి ఆలయం పై ప్రత్యేక కార్డులు విడుదల చేసారు. ముందుగా ఇటీవల పహల్గాం దాడిలో వీరమరణం పొందిన మురళీ నాయక్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లేపాక్షి నంది యొక్క విశిష్టత తపాలా ముద్రణతో ప్రపంచ నలుమూలల విస్తరించడం జరుగుతుందన్నారు. అదే విధంగా లేపాక్షి ప్రతిష్ట గురించి ఆయన తెలియజేశారు. ఇది లేపాక్షికి ప్రత్యేకమైన రోజుగా అభివర్ణించారు. లేపాక్షి పోస్ట్ ఆఫీస్ నుండి ఏ ఉత్తరం వచ్చిన ఈ కాన్సిలేషన్ ద్వారా ఆ ఉత్త రం వెళ్లడం జరుగుతుందన్నారు. దేశం మొత్తానికి ఈ కార్డు లను పంపించ వచ్చన్నారు. ఇటీవల లేపాక్షిని సందర్శించినప్పుడు లేపాక్షి నందికి సంబంధించిన విషయాలపై ఆరా తీసామన్నారు. అందులో భాగంగానే పర్మినెంట్ పిక్చర్ కాన్సిలేషన్ కార్డులు విడుదల చేశామన్నారు. ముఖ్యంగా లేపాక్షిలో ప్రాధాన్యత కలిగిన నంది విగ్రహం, కల్యాణ మంటపం, వినాయక విగ్రహం, ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహం, సీతమ్మ పాదం, వేలాడే స్తంభం లాంటి పిక్చర్ కార్డులను విడుదల చేశారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చు న్నారు. అనంతరం ప్రముఖ కవి సడ్లపల్లి చిదంబరరెడ్డి రాసిన లేపాక్షి విశిష్టతను తెలిపే పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్య క్రమం లో కర్నూల్ రీజినల్ పోస్టుమాస్టర్ జనరల్ దాక్టర్ వెన్నం ఉపేంద్ర, పోస్టల్ సూపరింటిండెంట్ విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణి



మడకశిర,మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని అమరాపురం మండలం రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన విద్యుత్ ట్రాన్స్ పార్మర్లను శుక్రవారం అర్హులైన రైతులకు పంపిణి చేసినట్లు విద్యుత్ శాఖ మడకశిర డిఇఇ రఘు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరాపురం మండలానికి సంబంధించి అర్హులైన 48 మంది రైతులకు ట్రాన్స్ పార్మర్లను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అమరాపురం విద్యుత్ శాఖ ఏఇ సిద్దేశ్వర్, అమరాపురం మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి,మండల కన్వీనర్ గణేష్,వాల్మీకి సంఘం నాయకుడు విరుపసముద్రం మంజునాథ్, రైతులు పాల్గొన్నారు.

# ఆర్ఓబి పనుల వేగవంతానికి చర్యలు చేపట్టండి

**-అధికారులతో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్.**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని కదిరి గేట్లో నిర్మాణం అవుతున్న ఆర్ఓబి బ్రిడ్జి పనులను వేగవంతంగా చేసేలా అధికారులు తగిన చర్యలను చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆకస్మికంగా ఆర్డిఓ కార్యాలయమును తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు సమస్యలను ఆర్డిఓ మహేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో దీర్ఘకాలిక ఫైల్స్ కు ముగింపు పలికేలా ప్రత్యేకమైన శ్రద్ధను ఘనపరచాలని వారు సూచించడం జరిగింది. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయం యొక్క సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కారమయ్యేలా తాను చొరవ చూపుతానని తెలిపారు. ఆర్ఓబి బ్రిడ్జ్ పనులకు సహకరించిన ఇళ్ల బాధితులకు అన్ని విధాలుగా అండదండలుగా తాము ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా తాను నిరంతరం అండగా ఉంటానని తెలిపారు. త్వరలో ఆర్ఓబి బ్రిడ్జి పనులు జరిగేలా అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ తో పాటు స్థానిక ఎమ్మార్వో నటరాజ్ పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ మురళి నాయక్ కుటుంబానికి వైసిపి కొండంత అండ

**జవాన్ తల్లిదండ్రులకు చెక్కును అందజేసిన మాజీ మంత్రి ఉషశ్రీ**




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారతీయుల రక్షణ కొరకు, భరతమాత సేవలో తన ప్రాణాలు ధారబోసి, అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ అని వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. గోరంట్ల మండలం లోని గడ్డం తాండ పంచాయతీ కల్లి తండాకు చెందిన అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. మాజీ ముఖ్యమంత్రి, అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇటీవల జవాన్ కు నివాళులు అర్పించి, తల్లి జ్యోతి బాయి తండ్రి శ్రీరామ్ నాయక్ కు పరామర్శించి, 25 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు, ఈ సందర్భంగా మురళి నాయక్ నివాసంలో తల్లితండ్రులు జ్యోతిబాయి, శ్రీరామ్ నాయక్ కి చెక్‌ను వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్, మరియు పెనుకొండ నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, చేతుల మీదుగా చెక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాసుదేవ నాయక్, మండల కన్వీనర్ వీరనారాయణ రెడ్డి, టౌన్ కన్వీనర్ మేదర శంకర, సీనియర్ నాయకుడు పోతుల రామకృష్ణారెడ్డి, జడ్పిటిసి పాలే జయ రామ్ నాయక్, ఎంపీటీసీ గుంత పల్లి ఓబుల రెడ్డి, రఘురామిరెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు గంపల వెంకట రమణారెడ్డి, బూదిలి సర్పంచ్ ఆంజనేయులు, గౌని వారి పల్లి సర్పంచ్ ఆది నారాయణ, పులేరు ఉపసర్పంచ్ శ్రీనివాసులు, కమ్మలవాండ్లపల్లి వెంకటేష్, రవి, పులేరు పంచాయతీ కన్వీనర్ ప్రతాప్ సింగ్, సాయి రామిరెడ్డి, పులేరు వెంకటేష్ ,రాజారెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి వీర జవాన్ మురళీ నాయక్ తల్లి తండ్రి శ్రీరామ్ నాయక్ జ్యోతిబాయిలు కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగిన నసనకోట

# శ్రీ దుర్గమాంబ జాతర మహోత్సవాలు

**-కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇతర కుటుంబ సభ్యులు**



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్** రామగిరి మండలం నసనకోట శ్రీ దుర్గమాంబ జాతర మహోత్సవాలు మూడవ రోజు కూడా కొనసాగాయి. జాతర మహోత్సవంలో అత్యంత కీలకంగా ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ఠాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇతర కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ దేవత గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది.

# ఉపాధ్యాయుల బదిలీలలో అసంబద్ధతను తొలగించాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ బదిలీల్లో ఉన్న అసంబద్ధతలను తొలగించాలని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య తెలిపారు. స్థానిక సాయికప జూనియర్ కళాశాలలో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జరగబోయే ఉపాధ్యాయుల బదిలీల చట్టం అసంబద్ధమైన విషయాలు ఉపాధ్యా యుల విస్తృత ప్రయోజనాల కోసం దృఢ ప్యాచట్టంలో మార్పులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు ఆర్పి విజయ్ కుమార్, నాయకులు శివారెడ్డి, మొహిద్దీన్, సాలెహా, నారాయణస్వామి, సంజీవరెడ్డి, సౌదామణి, సివి రమణారెడ్డి, చెన్నారెడ్డి, రామయ్య, సంజీవ్, గోవిందరాజ్, శ్రీరామ్ నాయక్ పాల్గొన్నారు.

## శరవేగంగా హెచ్ఎన్ఎస్ఎస్

# కాలువ వెడల్పు పనులు చేపట్టాలి

**రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**నెమ్మదిగా పనులు చేపట్టడంపై హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, కాంట్రాక్టర్లపై మంత్రి ఆగ్రహం**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే జూలై 10వ తేదీకి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పూర్తి చేస్తామని చెప్పారని, అప్పటిలోపు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా శరవేగంగా పనులు చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. శుక్రవారం ఉరవకొండ మండలంలోని కొౌకుంట్ల దగ్గర 204 కిలోమీటర్ల నుంచి 210 కిలోమీటర్ల మధ్య హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను మంత్రి పయ్యావుల కేశవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు నెమ్మదిగా చేపట్టడంపై హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, కాంట్రాక్టర్లపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన దాని ప్రకారం వెడల్పు పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. కాలువ వెడల్పు పనులు, బ్రిడ్జి పనులు, మట్టి తొలగింపు, అన్ని రకాల పనులు సకాలంలో త్వరితగతిన పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సీఎం తెలిపిన విధంగా జూలై 10వ తేదీ నాటికి ఖచ్చితంగా పనులు పూర్తి చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# నేడు మంత్రి సత్యకుమార్ పర్యటన



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గం లోని పలు మండలాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శని వారం సుడిగాలి పేపట్టనున్నారు. శనివారం ఉదయం 10:00 గంటలకు బత్తలపల్లిలో ఏర్పాటుచేసిన తాగునీటి సరఫరా ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 11:00 గంటలకు ధర్మవరం ఇంద్రమ్మ కాలనీలో నూతన రోడ్లు, డ్రైనేజ్లకు శంకుస్థాపన, మున్సిపల్ ఓపెన్ సైట్లకు ఫెన్సింగ్, ఎర్రగుంట్ల లో మొక్కల పెంపకం, గాంధీ నగర్ లో బటర్‌ఫ్లై ఫోటో షూట్ ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 1:00 గంటలకు మల్లినేనిపల్లిలోని మున్సిపల్ వాటర్ పంప్ హౌస్, సందర్శిస్తారు.మధ్యాహ్నం 3:00 గంటలకు ముదిగుబ్బ మండలం నాగారెడ్డిపల్లె లో ఎద్దుల పోటీలను వీక్షిస్తారు.సాయంత్రం 4:00 గంటలకు ముదిగుబ్బ జడ్పీహెచ్ఎస్ నందు ఏర్పాటుచేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తారు.సాయంత్రం 6:00 గంటలకు పోతుకుంటలో సంస్కృతి సేవ సంస్థ ద్వారా నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తారు, నూతనంగా ఏర్పాటు చేయు పార్కు కొరకు భూమి పూజ చేస్తారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి

**-ఆరోగ్య కార్యదర్శులతో సమావేశమైన మున్సిపల్ కమిషనర్.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రత్యేక చర్యలు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పారిశుధ్య, ఆరోగ్యకార్యదర్శులకు సూచించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశపు భవనంలో ఆయన పారిశుధ్య, ఆరోగ్యకార్యదర్శులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మూడవ శనివారం జరగబోయే స్వచ్ఛాంధ్రా–స్వర్ణ ఆంధ్రాకార్యక్రమం గురించి వివరించబడింది. పట్టణంలో ఎక్కడైనా శుభ్రంగా కనిపించరాదని, వీధులన్నీ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వార్డుల్లో చెత్త చెదారాన్ని, మురికి నీటిని రోడ్లపైకి వేయరాదని ప్రజలకు సూచించాలన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు.

# డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ర్యాలీలో ప్రభుత్వాస్పత్రి సిబ్బంది**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ప్రజలలో డెంగ్యూ వ్యాధి గురించి అవగాహన పెంపొంది ంచడం తోపాటు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ మాదవి పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలం లోని ప్రభుత్వాస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రధాన గుండా ర్యాలీ జరిగింది. దోమల వల్లకలిగే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిం చారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిల్వఉన్న ప్రాంతాలలో దోమల లార్వా పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత బిలను వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉం చుకుని నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. దోమకాటునుండి రక్షణ కోసం దోమ తెరలు వాడాలని ప్రతి శుక్రవారం ఫ్రైడేను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో 'డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ చెన్నారెడ్డి, సెల్వియా, పీపీ యూనిట్ వైద్యులు సురేశ్ నాయక్, శ్రావణి, మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరాం. సచివాలయ ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన నిమ్మల శ్రీధర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వివాహ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబును గోరంట్ల తెలుగుదేశం యువ నాయకులు నిమ్మల శ్రీధర్ మర్యాద పూర్వకంగా కలిశారు.కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కుమార్తె వివాహ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మంత్రి నారా లోకేష్ ని అలాగే రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవితమ్మను అనంతపురం శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర రావులను మర్యాద పూర్వకంగా గోరంట్ల నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ తో పాటు మాజీ సర్పంచ్ నరేష్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఉత్తమ్ రెడ్డి, తదితరులు కలిశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులను నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు

# రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** మండలంలోని గుత్తి అనంతపురం సమీపంలో ఉన్న 44వ జాతీయ రహదారిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇమ్రాన్(38) లారీ డ్రైవర్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. హర్యానా రాష్ట్రం మేవాత్ గ్రామానికి చెందిన ఇతను లారీ డ్రైవర్ గా ఉంటూ సరకులు ఇక్కడికి తీసుకొస్తున్న తరుణంలో వాహనం బ్రేక్ డౌన్ కావడంతో రోడ్డు ప్రక్కన నిల్చుకుని ఉండగా వెనుక నుంచి వచ్చిన మరో వాహనం ఢీకొనడంతో ఇమ్రాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: మహాత్మా గాంధి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తూ న్నా కార్మికుల సమస్యలనువెంటనే పరిష్కరించాలని వేవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న తెలిపారు. శక్రవారం. కొత్త చెరువు మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో ఉపాధి కూలీలు పని చేస్తున్న ప్రదేశంలో పర్యటించి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు అనేక సమస్యలను సంఘం నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు వాటిలో ప్రధానంగా పని భారం ఎక్కువగా వుంటుందని,దినసరి వేతనం ఎంత వస్తుందో తెలియదని, స్లిప్పులు ఇవ్వడం లేదని. ఆరు వారాల నుండి వేతనాలు బకాయి ఉన్నాయని. తద్వారా కూలీలు ఉపాధి హామీ పనికి రావాలంటే ఆలోచన చేసే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పనిముట్లు , వేసవి అలవెన్స్ , రవాణా చార్జీలు ఇవ్వడం లేదని ఫారం పాండ్స్ పనులు తప్ప వేరే పనులు లేవని బలవంతంగా కూలీలతో పని చేయిస్తున్నారని. శ్రమ శక్తి సంఘాలు ఏర్పాటు చేసి మేట్ల నియామకం ఇంత వరకు జరపలేదని



తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ కూలీలు ఐక్యంగా , చైతన్యంతో ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్ని సమస్యల పరిష్కారం కోసం సోమవారం బండ్లపల్లి గ్రామ సచివాలయం వద్ద జరిగే ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాని జయప్రదం చేయడంతో పాటు సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

## సిపిఐలోకి చేరిక



తలుపుల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉబ్బరవాండ్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి, వైసిపి కార్యకర్తలు 11 మంది శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐలోకి చేరారు. వారికి దళిత హక్కుల పోరాట సమితి అంజిన్ బాబు, సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య ఆహ్వానించి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బత్రేపల్లి వెంకటనారాయణ, మండల సహాయ కార్యదర్శి సిద్దయ్య, ఖాదర్ బాషా పలువురు పాల్గొన్నారు.

## ఉడమలకుర్తిలో కిశోర వికాసం



తలుపుల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉడుముల కుర్తి పంచాయతీ పరిధిలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల్లో కిశోరి వికాసం కార్యక్రమం 11, 18 ఏళ్ల బాలిక లకు రక్తహీనత పై అవగాహన ఏర్పాటు చేశారు.బాలికలకు ఉజ్వల భవిష్యత్తు కోసమే కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ దీప పేర్కొన్నారు. బాలికలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని రక్తహీనతపై మాట్లాడారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆకుకూరలు తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని రోగ నిరోధక శక్తి పెంచు తాయన్నారు. కార్యక్రమంలో జిఎం ఎస్కే సంధ్యారాణి, అంగన్వాడి కార్యకర్తలు అమృత, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల రక్తహీనత నివారణపై అవగాహన



మడకశిర,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎగువ అచ్చంపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం కిషోర బాలికల రక్తహీనత నివారణ అదేవిధంగా బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి సూపర్వైజర్ శంకరమ్మ బాలికలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజల్ మాత్రలను అదేవిధంగా ప్రతి గురువారం రోజున ఐరన్ మాత్రలు వేసుకోవాలని బాలికలకు ఆమె సూచించారు. అధిక పోషకాలు ఉన్న ఆకుకూరలను ఆహారంగా తీసుకోవాలన్నారు. బాలికలు ప్రతి పనిలో పరిశుభ్రత పాటించాలన్నారు. అదేవిధంగా వంట చేసేముందు మరియు ఆహారం తినే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలన్నారు. . మల విసర్జన తరవాత కూడా చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ శంకరమ్మ, ఏఎన్ఎం జుబేదా బేగం, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు కిషోర బాలికలు హాజరయ్యారు.

## విద్యా శాఖ మంత్రి చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డు అందుకోనున్న కొడిగెనహళ్లి గురుకుల పాఠశాల విద్యార్థులు



పరిగి మేజర్ న్యూస్:ఈ నెల 20 వ తేదీన మంగళ వారం నాడు ఉండవల్లి లో రాష్ట్ర ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ చేతుల మీదుగా మెరిసే నక్షత్రాలు అవార్డులు తీసుకోను న్నారు శ్రీ సత్యసాయి జిల్లా తరపున 6 మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో 5 మంది ఏపీఆర్ఎస్ కోడిగెనహళ్లి కి చెందిన విద్యార్థులు ఎంపిక కావడం విశేషం కోడిగెనహళ్లి ఆంధ్ర ప్రదేశ్ గురుకుల పాఠశాలలో 5 మంది ఎస్ఎస్ సి2025 టాపర్స్ అయిన డి. ఆఫ్రిద్ ఎస్ అహ్మద్ హుస్సేన్ కే లక్ష్మీ నరసింహ రెడ్డి వై విశ్వ కిరణ్ కె అశోక్ లను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. ప్రిన్సిపాల్ మురళీధర్ బాబు పాఠశాల సిబ్బంది ఎస్ఎంసి సభ్యులు పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోని వివిధ మేనేజ్మెంట్ పాఠశాల లలో 2024- 25 సం. ఎస్ఎస్ సి టాపర్స్ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 47 మంది విద్యార్థుల ను ఎంపిక చేయడం జరిగింది.

## నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తి అరెస్టు



కదిరిరూరల్, మేజర్ న్యూస్ : కదిరి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎక్సైజ్ సిబ్బంది నిర్వహించిన దాడులలో కదిరి మండలంలోని బాలప్పగారిపల్లి తండా నందు నాటు సారా తయారు చేస్తున్న నిర్మల బాయిని అరెస్ట్ చేసినట్టు ఎక్స్చేంజ్ సీఐ శ్రీధర్ తెలిపారు. ముద్దాయి వద్ద నుండి 14 లీటర్ల నాటు సారా, 20 లీటర్ల నాటు సారాయి తయారీ పనికి వచ్చు బెల్లం ఊట స్వాధీనం చేసుకోవడం జరిగింద న్నారు. అనంతరం కదిరి కోర్టు వారి ఎదు ట హాజరు పరచి, తదుపరి అనంత పురం డిస్టిక్ జైలుకు రిమాండ్ తరలించడం జరిగింది. దాడుల్లో ఎస్సై శ్రీధర్, హెడ్ కానిస్టేబుల్ భీమ్లా నాయక్, ప్రకాష్, రమణ నాయక్, కానిస్టేబుల్ భాష, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

# తనకల్లులో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం లోని కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తనకల్లు సి హెచ్ సి లో డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తనకల్లు సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు భాస్కర్ నాయక్, షణ్ముఖ ప్రియా, అలాగే తనకల్లు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య ఆరోగ్య సిబ్బంది, కొక్కంటి వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం కి కదిరి మలేరియా సబ్ యూనిట్ నుండి సూపర్వైజర్ మహబూబ్ బాషా, డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడీస్ ఈజిప్టి అనే దోమ కుట్టడం ద్వారా వ్యాపిస్తుంది. డెంగ్యూ వ్యాధి చాలా భయం కరమైన వ్యాధి అని, తెలియజేయడం జరిగింది . ఈ డెంగ్యూ జ్వరం మూడు రకాలు గా మనిషి ని ఇబ్బందులకు గురి చేస్తోంది. డెంగ్యూ జ్వరం, డెంగ్యూ హేమారేజ్, డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అని, డెంగ్యూ



దోమలు ఇంటి చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిలో పెరుగు తాయని ,పరిసరాల పరిశుభ్రత పాటించాలి అని, సంవత్సరం డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో పిహెచ్సి సూపర్వైజర్లు సూర్య నారాయణ రెడ్డి, సావిత్రమ్మ ,హెల్త్ అసిస్టెంట్ జి . ముసల్ రెడ్డి ,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## విస్తృతస్థాయి సమావేశానికి తరలిరండి – మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి



తనకల్లు, మేజర్ న్యూస్ : కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ అధ్యక్షతన తనకల్లు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నేడు జరగనున్నది. అని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్, మహిళలు, సానుభూతిపరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

## వివాహ వేడుకలకు హాజరైన చిరు పవన్ అభిమాన సంఘం అధ్యక్షులు వెంకటేష్ గుప్తా



మడకశిర, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు కుమార్తె వివాహ వేడుకలు జిల్లా కేంద్రమైన అనంతపురం పట్టణంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు నియోజకవర్గ చిరు పవన్ ఫ్యాన్స్ అభిమాన సంఘం అధ్యక్షులు వెంకటేష్ గుప్తా హాజరై వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివాహ కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి జనసేన నాయకులు, అనంతపురం జిల్లా హుడా చైర్మన్ టి సి వరుణ్, ధర్మవరం రాష్ట్ర కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి భవాని రవికుమార్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

## మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ సమస్యల పరిష్కారానికి

# ప్రత్యేక కన్సల్టెంట్‌తో పరిశీలన..

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ మరియు మార్కెట్ సముదాయ భవనాలు నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా కౌన్సలెంట్ టీం సభ్యులు ద్వారా మున్సిపల్ కాంప్లెక్స్ మార్కెట్ సముదాయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు కౌన్సిలర్లు తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా వచ్చిన కన్సల్టెంట్ షబ్బీర్ కు మార్కెట్ గురించి అక్కడ ఉన్న వ్యాపారస్తులు అధికారులు వివరాలు తెలిపారు. హిందూపురం జిల్లా కేంద్రం అవుతుందని ఊహించి అనేకమంది మున్సిపల్ కాంప్లెక్స్ సముదాయాన్ని ఎక్కువ గుడ్ విల్ వెచ్చించి సొంతం చేసుకున్నారన్నారు. ఇక్కడున్న స్థానిక కారణాలవల్ల వ్యాపారాలు ఎవరు తమ షాపు రూములు తెరిచి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించలేకపోతున్నారన్నారని, తోపుడు బండ్లు విపరీతంగా మార్కెట్ చుట్టూ వ్యాపారాలు కొనసాగించడం హోల్సేల్ మార్కెట్ వారు పరిగి బస్టాండ్ లో షెడ్లు వేసుకోవడం ద్వారా మున్సిపల్ కాంప్లెక్స్ కు వ్యాపారస్తులు తమ గదులు తెరవడం



లేదు, నెలలు తరబడి ఇప్పటికే బాడుగులు బకాయిలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో దీని ప్రక్షాళన చేయాలని కన్సల్టెంట్ ద్వారా సూచనలు తీసుకొని పరిష్కార మార్గం తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. జటిలమైన సమస్య త్వరలోనే పరిష్కారం కాగలదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, అయూబ్, నాయకులు దుర్గా నవీన్, వెంకటేశ్వర్ రెడ్డి, ఏఈ జనార్ధన, ఆనందరాజు, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిటాల ఇంటికి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న

**– రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించి సమస్య పరిష్కరించండి – రైల్వేశాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తులు**

రామగిరి మేజర్ న్యూస్ : రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని రైల్వే సమస్యల్ని.. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నకు విజ్ఞప్తి చేశారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన రైల్వే మంత్రి సోమన్న ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటికి వెళ్లారు. అక్కడ ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్ధ మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పరిటాల నివాసంలో కాసేపు సమావేశం అయ్యారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ను మంత్రి సోమన్న ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న రైల్వే విభాగానికి సంబంధించిన అంశాలపై వినతి పత్రం అందజేశారు. ధర్మవరం నుంచి నాగసముద్రం మధ్య డబ్లింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చైనేజ్ 171/600 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతం



చుట్టుపక్కల ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీ, టిడ్కో గృహాలు, రేగాటిపల్లి గ్రామాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. లెవల్ క్రాసింగ్ గేట్ ఏర్పాటు చేయకపోవడం వలన పెద్దవాళ్ళు, స్కూల్ పిల్లలు, రోజు కూలీలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో కేతిరెడ్డి కాలనీ వద్ద రైలు పట్టాలపై కొన్ని దుర్ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఇక్కడ లెవల్ క్రాసింగ్ గేట్ లేక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేశారు. కదిరిదేవరపల్లి రైలులో పావగడ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే కంబదూరు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, బళ్లారి, గుంతకల్లు, అనంతపురం మీదుగా ధర్మవరంకు 260 కిలోమీటర్లు దూరం చుట్టి రావాల్సి వస్తోందన్నారు. అలా కాకుండా కంబదూరు నుంచి పేరూరు, రామగిరి మీదుగా నాగసముద్రం గేట్ వరకు కొత్త రైల్వే లైన్ వేస్తే సుమారు 2వందల కిలోమీటర్లు పైగా దూరం తగ్గడంతో పాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కావున కంబదూరు-నాగసముద్రం మార్గంలో కొత్త రైల్వే లైన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ విజ్ఞప్తులపై మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. వెంటనే రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి.. వీటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామమోహన్ నాయుడు, ఇతర ఎమ్మెల్యేలు పరిటాల నివాసానికి విచ్చేసి ఆతిథ్యం స్వీకరించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# రాయలసీమ రైతాంగ ప్రాణాధారం హంద్రీనీవా..

**– హంద్రీనీవా కు కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత – మంత్రి నిమ్మల రామానాయుడు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా కరువుసీమగా పేరుగాం చిన రాయలసీమ రైతాంగానికి ప్రాణాధారమైన హంద్రీనీవా కాలువ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో ఏ ప్రాజెక్టుకు ఇవ్వని స్థాయిలో నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవా రం మండల పరిధిలోని ఇనుములవా రిపల్లి వద్ద నిర్వహిస్తున్న హంద్రీనీవా కాలువ పనులను, నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కాలువ నిర్మాణం పై ప్రత్యేక దృష్టి పెట్టారని జూన్ మాసం నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశించడం జరిగిందన్నారు. నిర్మాణ పనుల ప్రగతిపై ప్రతివారం ప్రత్యేక ఏర్పాటు చేస్తూ మార్గ



నిర్దేశం చేస్తున్నారన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధి, కరువు సీమ ను సస్యశ్యామలం చేయాలి ఆశయంతో రాష్ట్రంలో ఈ ప్రాజెక్టుకు ఇవ్వని ప్రాధాన్యత ఇస్తూ అధిక మొత్తంలో 38 80 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా పరిసర ప్రాంతాలలోని చెరువులకు నీరు అందివ్వడం జరుగుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ హంద్రీనీవా నిర్మాణానికి ఐదు వేల కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. జూన్ నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశిస్తాడు గత వైకాపాలనలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2020 నాటికి హంద్రీనీవా పనులు పూర్తి చేస్తామని ప్రకటించిన కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోగా తట్టెడు మట్టి గాని వేయలేదన్నారు హంద్రీనీవా కాలువ చరిత్రలో ఎప్పుడు జరగని స్థాయిలో పనులు జరుగుతున్నాయని ప్రజలు తమ దృష్టికి తెచ్చారన్నారు. రాయలసీమ సమగ్ర అభివృద్ధికి, రైతాంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు సీఈ, ఎస్ ఈ, ఈఈ తదితర అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు దొరికిన నగదును పోలీస్ స్టేషన్లో అప్పగింత..

అగళి మేజర్ న్యూస్ : ఆలూడి గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు నరసింహరాజు, మాలూర అనే విద్యార్థులకు దొరికిన నగదు ను శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలు రాసి అగళి బస్టాండ్ చేరుకోగా కర్ణాటక బ్యాంకు సమీపాన ఒక ప్లాస్టిక్ కవర్ లో డబ్బులు బ్యాంక్ పాస్ బుక్ లు దొరకగా సదరు డబ్బులను ఆ విద్యార్థులు అగళి పోలీసులు స్టేషన్ లో అందజేశారు . పోలీసు లు బ్యాంకు పాస్ పుస్తకము మేరకు మహాత్మ గాంధీ మహిళ సంఘము గా గుర్తించి వారిని పిలిపించి విచారించగా గ్యారగుండనహల్లి గ్రామస్తుడు శివన్న అను వ్యక్తి మహిళ సంఘం డబ్బులు 49310/- అగళి గ్రామీణ బ్యాంక్ నందు బ్యాంకులో జమ చేయుటకు తెచ్చి న సందర్భంలో అగళి బస్టాండ్ లో పోగొట్టుకొన్నాడు. సదరు రాజమ్మ శివన్న కు డబ్బులు పాస్ బుక్ లను పోలీసులు అందజేసి ఆ ఇద్దరు విద్యార్థులను అభినందించారు.

### జనసేన కార్యాలయానికి విచ్చేసిన

## నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

**– ఘనంగా సన్మానించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కుమార్తె వివాహానికి విచ్చేసిన నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ అనంతపురం జనసేన పార్టీ రాంనగర్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తాజా రాజకీయ పరిస్థితులపై మధ్య చర్చ జరిగింది. అహుడ అభివృద్ధికి టీ.సి.వరుణ్ చూపుతున్న చొరవను నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అభినందించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాష్ట్ర కార్యక్రమాల కమిటీ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు రాపా ధనంజయ, సంజీవ రాయుడు, సిద్దు, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శులు విశ్వనాథ్, లాల్ స్వామి, నెట్టికంటి హరీష్, ఆకుల అశోక్, కృష్ణ, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, చిన్న వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, శైలజ, మంజుల, శరణ్య, నాయకులు చిరు, ప్రసాద్, బళ్లారి అనిల్, సిద్దూ, రమణ, నాగార్జున, తోట రామ్మోహన్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 18న తిరంగ ర్యాలీని జయప్రదం చేయండి

**– ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



కదిరి, మేజర్ న్యూస్ : భారత దేశ సైనికులకు మద్దతుగా ఈ నెల 18న తిరంగ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ 18న ఉదయం 9 గంటలకు పట్టణ సమీపంలోని పీపీఆర్ ఫంక్షన్ హాల్ నుండి మోటారు సైకిల్ ర్యాలీ ప్రారంభమై జీవిమాను కూడలి, ఎక్బాల్ సర్కిల్, హిందూపురం క్రాస్, టవర్‌క్లాక్ కూడలి, వేమారెడ్డి, అంబేద్కర్, పూలే కూడళ్ల మీదుగా జీవిమాను కూడలి వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీవల పాకిస్తాన్ జరిగిన యుద్ధంలో మన సైనికులు పోరాడి దేశ సార్వభౌమాధికారాన్ని భంగం కలిగించే వారికి బుద్ధి చెప్పారన్నారు. ఈ పోరాటంలో మన సైనికులు దేశం కోసం ప్రాణాలర్పించారని, వారిలో గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన మురళి నాయక్ ఉన్నారన్నారు. దేశ రక్షణలో సైనికులు చేస్తున్న పోరాటానికి స్ఫూర్తిగా ఈ తిరంగ ర్యాలీ నిర్వహిస్తున్నామని, వారికి మద్దతు తెలపడానికి దేశంలోని ఎన్డీయే కూటమి పార్టీ పార్టీలు తిరంగ ర్యాలీ నిర్వహిస్తుండగా, అందులో భాగంగానే కదిరి పట్టణంలో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ర్యాలీకి బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, ఇతర నాయకులను, జనసేన ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, ఆ పార్టీ నాయకులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అలాగే కదిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఎస్.లక్ష్మీనారాయణ, ఉమ్మడి అనంతపురం జిల్లా రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116



## జై వీరాంజనేయ హమాలి యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లో జై వీరాంజనేయ హమాలి యూనియన్ సమావేశం ఏర్పాటు చేసి మండల నూతన కమిటీ ని ఎంపిక చేసుకున్నట్లు ఆ సంఘం సభ్యులు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ఎరికే నరసింహయ్య, ఉపాధ్యక్షులుగా తలారి చంద్రమోహన్, కార్యదర్శి గా బత్యాల రమేష్, సంయుక్త కార్యదర్శి గా ఎస్ నరసింహులు, కోశాధికారిగా బి. సురేష్, ఈసీ మెంబర్లు గా సాకే చెంద్రాయుడు లను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎంపికైన అధ్యక్ష, కార్యదర్శులు హమాలీ సంఘం సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. తమపై ఎంతో నమ్మకంతో ఈ పదవులకు సంఘం సభ్యులు ఎంపిక చేయడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేసే, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉన్న వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. జై వీరాంజనేయ హమాలి సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 975/1995 నెంబర్ తో కొనసాగుతుందని వారు తెలిపారు.

## ఆర్డిటికు ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు చేయాలని నగరంలో శాంతియుత ర్యాలీ




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను మంజూరు చేయాలని కోరుతూ నగరంలోని 23వ డివిజన్ లో ఉన్న తారా విద్యాలయం ఆర్డిటి పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మహిళా సంఘాల నేతలు, నాయకులు, ఆర్ డి టి కోసం పరితపిస్తున్న అభిమానులు, పెద్ద ఎత్తున శుక్రవారం సాయంత్రం శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ఎఫ్ సి ఆర్ ఏ ను మంజూరు చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు ఈ కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించారు. నినాదాలతో కార్యక్రమం హోరెత్తింది. అనంతరం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి కొవ్వొత్తులు వెలిగించి తమ ఎఫ్ సి ఆర్ ఎ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వారు తమ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉమ్మడి అనంతపురం జిల్లా తో పాటు రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలు జిల్లాలను అన్ని విధాలుగా ఆదుకుంటూ ఆర్డిటి సంస్థ తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుందని వారు స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించడం ఉమ్మడి జిల్లాలోని అత్యుత్తమమైన క్రీడాకారులను వారి క్రీడా ప్రమాణాలను పెంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఆర్డిటి సంస్థ అనేక రకాలుగా జిల్లాలోని ప్రజలకు తన వంతు తోడ్పాటును అందిస్తోందని వారు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించేంతవరకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడతామని వారు స్పష్టం చేశారు.

## హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణం లోని రైల్వే స్టేషన్ రోడ్డు లోని కృష్ణ కాంప్లెక్స్ నందు పాలెం ఆంజనేయులు రెడ్డి హాస్పిటల్ ను శుక్రవా రం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రికి పరిశీలించారు. కదిరి నియోజకవర్గం లోని ప్రజలకు కదిరి లో మంచి వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం సంతోషకరమని, సందర్భంగానే వైద్యులను అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వహ కులు, టిడిపి నాయ కులు పాల్గొన్నారు.



## ల్యాబ్ టెక్నిషియన్లకు టైమ్ స్కేల్ వర్తింప చేయడంపై మంత్రి హామీ..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ లో పనిచేస్తున్న 166 మంది ల్యాబ్ టెక్నీషియన్ల టైం స్కేల్ వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య మరియు ఐ టి.శాఖ మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. గురువారం నాడు గుత్తి సమీపంలో ఒక కాలేజీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్న సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా పశు సమర్థక శాఖ లో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు తమకు టైం స్కేల్ వర్తింప చేయాలని వినతి పత్రం ఇచ్చారు.గత 5 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్ పై పశు సంవర్ధక శాఖలో 17,500 రూ॥ వేతనంతో పని చేస్తున్నామని, 2 సంవత్సరాల తరువాత జి.వో.నెం.5 ప్రకారం ల్యాబ్ టెక్నిషియన్లకు టైమ్ - స్కేల్ 32,670/- రూ,వర్తింప చేసిందని, 2 వ సంవత్సరం గడిచిన తరువాత ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకున్నా టైం స్కేల్ తీసి వేసి కాంట్రాక్ట్ నియామకం సమయంలో ఇచ్చిన 17500/- రూ లు మాత్రమే మరి ఇస్తున్నారని వారు తెలిపారు. అదే జీవో ప్రకారం వైద్య శాఖలో పనిచేస్తున్న ల్యాబ్ - టెక్నీషియన్లకు టైం స్కేల్ ఇస్తూనే వున్నారని,కానీ పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లకు వేతనం పెంచాలే కాని తగ్గించడం ఎక్కడ లేదని మంత్రి వద్ద వారు వాపోయారు.చాలి చాలని వేతనంతో రోజు బస్ చార్జీలు పోగా మిగతా మొత్తం లో సంసారాలు నెట్టుకు రావడం కష్టతరంగా మారిందని వారు మంత్రి వద్ద బాధపడ్డారు.మూడు సంవత్సరాలుగా టైం స్కేల్ విషయమే అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన వారు పట్టించుకోగపోగా మా బ్రతుకులు దుర్భరమ య్యాయని వారు మంత్రతో విన్నవించారు. ఈ విషయం పరిశీలించి మీకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఉమ్మడి అనంతపురం జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు టీ.నాగవేణి, కె.గుల్షాద్ బేగం,ప్రసన్న తదితరులు వున్నారు.

## ఎమ్మార్పీ ధరలకే రైతులకు ఎరువులను విక్రయించాలి

### - జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఖరీఫ్ సీజన్ ప్రారంభ దృష్ట్యా జిల్లాలో రైతులకు ఎరువులు కొరత లేకుండా ఎమ్మార్పీ ధరలకే పంపిణీ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ సూచించారు. శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి సమావేశ హాలులో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, ఇఫ్కో కంపెనీ ఆధ్వర్యంలో ఈపాస్ ఆధార్ బయోమెట్రిక్ మిషన్లను పంపిణీ , ఖరీఫ్ సీజన్లో ఎరువుల పంపిణీ పై ఎరువుల కంపెనీ సేల్స్ ప్రతినిధులు, హోల్ సెల్ డీలర్లకు ఏపీ మార్కుఫెడ్ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎరువుల పంపిణీలో సొసైటీలకు, రైతు సేవ కేంద్రాలకు పంపిణీలో నోడల్ అధికారిగా ఉంటారని, ఎరువుల కంపెనీల కంపెనీల ప్రతినిధులు, డీలర్లు ఎరువులను రైతుల పంట సాగుకు తగినంతగా నిల్వ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కంపెనీ ప్రతినిధులు కూడా ప్రతిపాదన ప్రకారం జిల్లా కేటాయించిన ఎరువులను ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని ఆదేశించారు. ఎరువులను ఈపాస్ ద్వారా మాత్రమే విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మకుండా చూసుకోవాలి అలాగే జిల్లా కు కేటాయించిన ఎరువులు జిల్లా లో రైతులకు అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గతంలో ఇచ్చిన ఈపాస్ మిషన్లను ఆధార్ బయోమెట్రిక్ సాఫ్ట్వేర్ లో మారడం వలన ఎల్వో ఆర్ డి సర్వీస్ నుంచి ఎల్ 1 ఆర్ డి సర్వీస్ సంబంధించి ఈపాస్ మిషన్లు రావడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 785 ఈపాస్ మిషన్లను జిల్లా కేటాయించడం జరిగిందన్నారు.

ఇందులో ఇఫ్కో కంపెనీకు 169, ఎస్పి ఐసి కంపెనీ ద్వారా 269, జి ఎఫ్ ఎల్ కంపెనీ ద్వారా 218, మహాధన్ కంపెనీ ద్వారా 129 ఈపాస్ మిషన్లు కేటాయించడం జరిగిందన్నారు.ఈపాస్ మిషన్లపై డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎరువుల అమ్మకాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ పెన్నేస్వరి, గుంతకల్ రేఖా ఆఫీసర్ విజయకుమార్, మండల వ్యవసాయ అధికారి చిన్న వీరస్వామి, టెక్నికల్ విభాగం ఏవో ఆర్ బాలనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ట్యూషన్ ఫీజు అందజేసిన హార్ట్ టు హెల్ప్ సంస్థ చైర్మన్

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండ లంలోని చవిటితండా, చిగురుమాను తండా విద్యార్థులకు ప్రస్తుత వేసవి సెలవులు సందర్భంగా ట్యూషన్ చెబుతున్న ఉపాధ్యాయురాలికి ట్రస్ట్ తరఫున వేతనం రూ. 11,500 అందజే సినట్లు ట్రస్ట్ అధ్య క్షుడు మూడే రవి నాయక్ తెలిపారు. చెవిటి తండా, చిగురుమానుతండా ఉపా ధ్యాయులు కోరిక మేరకు ప్రైవేటు ట్యూషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు సాయంత్రం వేళల్లో చదువు చెప్పడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు మూడే రవి నాయక్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజింగ్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ను మర్యాదపూర్వకక కలిసిన జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురంలో జరిగిన కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహానికి హాజరైన నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ను జనసేన పార్టీ జిల్లా నాయకులు బళ్లారి అనిల్ కుమార్ అనంత పురం రాంనగర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే నాయకర్ పిలుపునిచ్చారు.





## వివాహ వేడుకలకు హాజరైన సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి

మడకశిర,మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు కుమార్తె శ్రీ చరిత్ర రాహుల్ ఆదిత్య వివాహ వేడుకలు జిల్లా కేంద్రమైన అనంతపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ శుభ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు,మాజీ మంత్రి రఘువీరారెడ్డి హాజరయ్యారు. అనంతరం నూతన వధువరులను ఆయన దీవించారు.ఇరు కుటుంబ సభ్యులకు అయన శుభాకాంక్షలు తెలియజేసారు.తమ ఆహ్వానం మన్నించి పెళ్లి వేడుకలకు హాజరైన అతిథులకు ఎమ్మెల్యే సురేంద్ర బాబు, ముత్తినేని రాజ్ గోపాల్ లు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ ఎంపి, ఎమ్మెల్యే అనంతవెంకటరెడ్డి, రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## అసంబద్ధమైన జీవోలు రద్దు చేయాలి..

### - ఏపీటీఎఫ్ 1938 నాయకులు




కదిరి, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 117 జీవోను రద్దు చేస్తామని ప్రకటించి పాఠశాల పునర్నిర్మాణం పేరుతో జీవో నెంబర్ 19, 20,21 విడుదల చేశారు. ఈ అసంబ ద్ధమైన జీవోలను రద్దు చేసి పాఠశాలలను పరిరక్షించాలని ఏపీపీఎఫ్ 19 38 జిల్లా అధ్యక్షుడు బడా హరి ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాలువ సురేంద్రలు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎన్జీవో హోం నందు జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు.. ప్రభుత్వ బడులను ప్రయోగశాలలుగా మారుస్తున్నారని తీవ్రంగా ఖండించారు. హై స్కూల్ లలో సెక్షన్ కి 1:45 నిష్పత్తిన ఉపాధ్యాయులను కేటాయించాలని పి ఎస్ హెచ్ ఎం లు కేవలం ఎస్జీటీలకు పదోన్నతులు ఇవ్వడం ద్వారా నే భర్తీ చేయాలని, పిఎస్ హెచ్ఎంలుగా స్కూల్ అసిస్టెంట్లు ను నియమించరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైమరీ అంటే అన్నిచోట్ల ఒకేలాగా ఉండాలి బేసిక్ ఫౌండే షన్ స్కూల్లో ఒకలాగా, మోడల్ ప్రైమరీ లో ఇంకోలాగా ఫౌండేషన్ స్కూల్లో ఒకలాగా ఎస్ జి టి పోస్టు సర్దుబాటు ప్రక్రియ ను అసంబ ద్ధమైన విధానాల ద్వారా సర్దుబాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సహా ధ్యక్షులు కే.నర్సిరెడ్డి ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్,మహేశ్వర్ రెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## కమ్మూరు దగ్గర రోడ్డు ప్రమాదం మహిళకు తీవ్ర గాయాలు



కూడేరు మేజర్ న్యూస్ :- అనంతపురం బళ్లారి జాతీయ రహదారిపై శుక్రవారం కమ్మూరు సైనిక్ పురం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. కూడేరు నుంచి అనంతపురానికి ద్విచక్ర వాహనంలో వెళ్తున్న కూడేరు కూ చెందిన మెడకల్ స్టోర్ రమేష్ వారి భార్య విజయలక్ష్మి (44) బళ్లారి నుంచి అనంతపురానికి వెళ్తున్న ఏపీ 39 7922 కారు ఓవర్ టేక్ చేసే సమయంలో టూవీలర్ను గుద్ది వెళ్లిపోయింది. ఈ సమయంలో బైక్ లో ఉన్న విజయలక్ష్మి కు తీవ్ర గాయాలయ్యాయి . ఉరవకొండ నుంచి వస్తున్న కారు వారిని చూసి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహిళ తీ వ్రంగా గాయపడి నట్లు వారి బంధువులు తెలిపారు.


# వాయునాళంలో కణితి.. పనిచేయని ఊపిరితిత్తులు

### - వృద్ధుడికి గాలి ఆడక విపరీతమైన ఆయాసం - సంక్లిష్టమైన చికిత్సతో నయం చేసిన కిమ్స్ సవీరా వైద్యులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరానికి చెందిన కేశవరెడ్డి అనే 64 ఏళ్ల వృద్ధుడికి ఏడాది నుంచి విపరీతమైన దగ్గు, ఆయాసం వస్తున్నాయి. 20 రోజుల నుంచి జ్వరం రావడం, బరువు తగ్గిపోవడంతో పాటు ఆయాసం కూడా విపరీతంగా పెరిగింది. ఏమాత్రం ఊపిరి కూడా అందని పరిస్థితుల్లో అతడు కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చాడు. అతనికి పరీక్షలు, చికిత్స చేసిన లికన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, ఎలర్జీ స్పెషలిస్ట్ డాక్టర్ యశోవర్ధన్ మంగిశెట్టిలి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. "కేశవరెడ్డిని పరీక్షించినప్పుడు ఎడమ ఊపిరితిత్తికి వెళ్లే ప్రధాన వాయుమార్గం పూర్తిగా మూసుకుపోవడంతో అది పనిచేయడం మానేసిందని తెలిసింది. వెంటనే పునరుద్ధరించకపోతే ఊపిరి ఆడడం మరింతగా తగ్గిపోతుంది. బ్రాంకోస్కోప్ సాయంతో సమగ్రంగా పరీక్షించగా.. ఎడమ ఊపిరితిత్తికి దారితీసే ప్రధాన మార్గాన్ని అడ్డుకుంటూ ఒక పెద్ద కణితి ఏర్పడిందని గుర్తించాం. దాంతో అసలు అందులోకి గాలి వెళ్లే మార్గమే లేదు. ఫలితంగా ఊపిరితిత్తిలోని పైన, కింద భాగాలు రెండూ పూర్తిగా మూసుకుపోయాయి. సాధారణ బ్రీతింగ్ ట్యూబ్‌లు కూడా లోపలకు వెళ్లే అవకాశం లేకపోవడంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది.

**ఎలా చేశారంటే...**

మూసుకుపోయిన వాయు మార్గాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తెరవాలని వైద్యబృందం నిర్ణయించింది. ముందుగా రిజిడ్ బ్రాంకోస్కోపీ అనే పరికరంతో జాగ్రత్తగా ఆ కణితిని తొలగించడం ప్రారంభించాం. ఇందుకోసం ఎలక్ట్రోకాటెరీ (వేడి చేయడం), క్రయోథెరపీ (చల్లార్చడం) అనే పద్ధతులు ఉపయోగించాం.



ప్రత్యేకంగా ఫోగర్టీ కాథెటర్ అనే బెలూన్ సాయంతో రక్తస్రావం కాకుండా జాగ్రత్త పడ్డాం. ఈ పద్ధతుల ద్వారా అత్యంత సురక్షితంగా ఆ కణితిని తొలగించాము. అది క్యాన్సరా, మరేదైనా ఇన్ఫెక్షనా అని తెలుసుకునేందుకు బయాప్సీకి పంపించాం.

గణనీయమైన మార్పు ఈ కణితిని తొలగించిన తర్వాత వెంటనే కేశవరెడ్డికి ఆయాసం మొత్తం తగ్గిపోయి, ఊపిరి అందడం మొదలైంది. ఊపిరితిత్తి కూడా మళ్లీ పనిచేయసాగింది. కొన్ని మందులు వాడి, తగిన సంరక్షణతో చూసుకున్న తర్వాత.. ఎలాంటి ఇబ్బందులు లేకపోవడం, ఊపిరి కూడా బాగా అందుతుండడంతో ఆయనను డిశ్చార్జి చేశాం. అస్సలు ఊపిరి ఆడని పరిస్థితిలో వచ్చిన కేశవరెడ్డి.. హాయిగా నడుచుకుంటూ బయటకు వెళ్లారు.

**సాంకేతిక పరిజ్ఞానం కీలకం**

పెద్ద పెద్ద శస్త్రచికిత్సలు చేయాల్సిన అవసరం లేకుండానే ఊపిరిని పునరుద్ధరించి ప్రాణాలు కాపాడేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుందని ఈ కేసు నిరూపించింది. కణితులు, ఇన్ఫెక్షన్లు, మరేదైనా పరిస్థితి వల్ల వాయుమార్గంలో అడ్డంకులు ఏర్పడేవారికి ఇలాంటి సాంకేతికత ఒక వరంలా ఉపయోగపడుతుంది" అని లిడాక్టర్ యశోవర్ధన్‌లి చెప్పారు.

# స్థానిక సంస్థలలో ఆధిపత్యం కోసం అనైతిక చర్యలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం

### - వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి



మడకశిర, మేజర్ న్యూస్:కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థ లలో అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాల కోసం మెజార్టీ సభ్యులు లేకపోయినా అనైతిక చర్యలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తుందన్నదని వైయస్సార్సీపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. వైఎస్ఆర్సిపి సభ్యులను కొన్నిచోట్ల తమ వైపు తిప్పుకొని స్థానిక సంస్థల్లో పాగా వేయడానికి అప్రజాస్వామిక గా ప్రయత్నాలు చేస్తున్నదని అందులో భాగంగానే కదిరి, హిందూపురం ,మడకశిర మున్సిపాలిటీ లోనూ జిల్లాలో కొన్ని మండల పరిషత్ లో తమ వారి కి పదవులు కట్ట పెట్టడానికి అనైతిక అప్రజా స్వామ్యం చర్యలకు పాల్పడిందని విమర్శించారు. అదేవిధంగా రామగిరి మండలంలో వైఎస్ఆర్సిపి నాయకులు కురుబ లింగమయ్య హత్యకు కూడా గురి అయ్యారని అన్నారు, ఎన్నికైన వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు పార్టీ ఫిరాయింపులకు కూటమి సర్కార్ ఎన్ని ప్రయత్నాలు చేసినా లొంగకుండా ప్రజాస్వామ్యం వైపు నిలిచిన ప్రాంతాల్లో అడ్డదారుల తొ క్కుతూ వైఎస్ఆర్ సీపీకి చెందిన ప్రజాప్రతినిధుల పై అనర్హత వేటు వేస్తూ కొత్తపుంత కు తెర లేపారని విమర్శించారు.. మన ప్రజాస్వామ్యంలో ఏర్పరిచిన చట్టాలలో కొన్ని సందర్భాల్లో చిన్నస్థాయి అధికారులు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నప్పుడు ముఖ్యమంత్రి అయిన కౌన్సిలర్ల , ఎంపీటీ సి మరియు జడ్పీటీసీల సభ్యులసరసన కూర్చోవాలని నిబంధన ఏర్పరిచారని అది ప్రజాస్వామ్యంలో ఆయా సందర్భాల్లో వారి నిర్వహించే హోదాల కు కల్పిస్తున్న గౌరవం అనే విషయాన్ని విస్మరించి నియంత ల వ్యవహరించడం తగదని అన్నారు. అదేవిధంగా కొన్ని స్థానిక సంస్థలో శాసనసభల ప్రతినిధులకు సభ్యుల హోదా మాత్రమే ఉంటుందని ఆ విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు. మనదేశంలో కేంద్ర ఎన్నికల సంఘమే కాకుండా రాష్ట్ర ఎన్నికల సంఘాలు కూడా రాజ్యాంగబద్ధ సంస్థలేనని ఈ సంస్థలు క్రియాశీలకంగా వ్యవహరించి ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తున్న చర్యల విషయంలో జోక్యం చేసుకోవాలని వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. చట్ట ప్రకారం రాజకీయ పార్టీలు విప్ జారీ చేసినప్పుడు వాటిని ధిక్కరించిన ఆ పార్టీల ప్రతినిధులను అనార్హులు గా ప్రకటించాలని ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## గాలి గ్యాంగ్‌ను అరెస్ట్ చేయాలి

### - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్



రాయదుర్గం, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజకవర్గం, డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం మైనింగ్ కంపెనీలో అక్రమాలకు పాల్పడి , ఇష్టారాజ్యంగా ఇనుప ఖనిజాన్ని దోచుకున్న గాలి జనార్ధన్ రెడ్డి గ్యాంగ్ లో ఉన్నవారందిరినీ అరెస్ట్ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సీపీఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున కుమారుడి రిసెప్షన్ కు హాజరైన ఆయన నీలకంటేశ్వర కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. అక్రమ మైనింగ్ ద్వారా ఇష్టారాజ్యంగా దోచుకున్న గాలి జనార్ధన్ రెడ్డి 2009లో రాష్ట్రం, కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలతో పాటు కర్నాటకలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని సైతం శాసించే స్థాయికి చేరుకున్నారని ఆరోపించారు. అలాంటి మైనింగ్ దొంగలకు 14 ఏళ్ల తరువాత కేవలం 7 సంవత్సరాలు జైలుశిక్ష వేయడం సరికాదన్నారు. అలాగే అతని వెంట గ్యాంగ్ లో ఉన్న మొత్తం సభ్యులపై విచారణ చేపట్టి, వారి అక్రమాలను సైతం వెలికి తీసి, అందరినీ జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నిరుపేదల కు పలు రకాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ విదేశీ నిధుల రెన్యువల్ కు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఆయన తెలిపారు. నిరంతరం మోడిని పొగడ్తలతో ముంచెత్తుతున్న ఎన్డీఏ కూటమిలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఆర్డీటీ విషయాన్ని మోడి దృష్టికి తీసుకెళ్లి , సమస్య పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, నారాయణ స్వామి, గోపాల్, రామకృష్ణ, తాలూకా కార్యదర్శి నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హనుమంత రాయుడు, కోశాధికారి ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రిష్, సీపీఐ నాయకులు తిప్పేస్వామి, నరసింహులు పాల్గొన్నారు.

# చిన్నారి సుంకర నవనీను అభినందించిన మంత్రి నారా లోకేష్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా గుత్తి లో ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ లో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని కేంద్రీయ విద్యాలయ అనంతపురం శాఖ లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి సుంకర నవని కలిసింది. ఈ సందర్భంగా సుంకర నవని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి తాను నిర్వహిస్తున్న ఏక్ పెడ్ మాకే నాం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటు కార్యక్రమాన్ని వివరించడం జరిగింది . ప్రభుత్వ స్కూల్లో, కాలేజీలే ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ప్రతి ఆదివారం సెలవు దినాలలో మొక్కలు నాటడం హాబీగా పెట్టుకుని ఇప్పటివరకు 117 మొక్కలను నాటడం జరిగిందని అలాగే దాదాపు 1300 మొక్కలను తన తోటి మిత్రులకు, అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పంచడం జరిగిందని తెలిపారు. అలాగే ట్రీ గార్డ్ ఫండ్ కోసం పొదుపు చేసిన హుండీను మంత్రి నారా లోకేష్ కి అందజేయగా మంత్రి ఈ హుండీని తిరిగి నీవే తీసుకుని ఇంకా ఫండ్ వసూలు చేయమని మొక్కలు సంరక్షణకు నీవే వాడాలని తెలియజేశారు. అలాగే చిన్న వయసులోనే ప్రకృతిపై పర్యావరణ పరిరక్షణ పై సామాజిక స్పృహ కలిగి ఉండడం అభినందనీయమని భవిష్యత్తులో విద్యార్థిని అనేక మొక్కలు నాటి సంరక్షించాలని ఈ బృహత్కర కార్యక్రమానికి సహకరిస్తున్న చిన్నారి నవని తల్లిదండ్రులను గురువులను నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన సుంకర రమేష్

## - మోడల్ డీఎస్సీను అనంత జిల్లా అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి -మంత్రి నారా లోకేష్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మాసినేని స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ వేదిక లో ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమేష్, కార్యదర్శి రాయల్ రంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 24వ తేదీన అనంతపురం, గుంతకల్ లో నిర్వహించు మోడల్ డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మంత్రి కి తెలపడం జరిగింది. అలాగే ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాల గురించి రమేష్ వివరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సేవలను అభినందిస్తూ నిరుద్యోగులకు వరం లాంటి మెగా డీఎస్సీ ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం చేయడమే కాకుండా కార్యాచరణ చేపట్టి 16,347 పోస్టులకు భర్తీ చేయడంలో సఫలీకృతుడయ్యాడు .కరవు జిల్లా అయిన అనంతపురం లో ఈ మోడల్ డీఎస్సీని నిర్వహించడం శుభ పరిణామం అని మొదటిసారి డీఎస్సీ రాస్తున్న అభ్యర్థులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకుల్ని ప్రత్యేకంగా కొనియాడారు.

# గోసాలవారి వివాహంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. శ్రీధర్ చౌదరి...



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం ఇప్పేరు గ్రామ పంచాయతీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గోసాలఈశ్వరమ్మ, సత్యమయ్య వారి చిన్న కుమారుడు ప్రశాంత్ కుమార్ వివాహము స్థానిక మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణమండపం నందు అంగరంగ వైభవముగా వివాహం జరిగినది, పెండ్లి కుమారుడైన ప్రశాంత్ కుమార్, పెండ్లి కుమార్తె శ్రావణి, నూతన దంపతుల అయినా వీరి వివాహమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ముఖ్య అతిథులుగా వివాహ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి,జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేశు , మండల ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డిపల్లి శివయ్య,బొమ్మయ్య, కురుగుంట మలోబులు, అరవకూరు పుట్ట నరేష్, చిన్న ఈశ్వరయ్య, నాగిరెడ్డిపల్లి రామంజి, కూడేరు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..

# జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోండి

## - నారా లోకేష్‌కు ఆర్పీల వినతి



పామిడి, మేజర్ న్యూస్: పామిడి నగర పంచాయతీ నుంచి గ్రామ పంచాయతీగా రూపాంతరం చెందిన తర్వాత మెప్మా ఆర్పీలను వైసీపీ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి మెప్మా ఆర్పీలను డీఆర్డీఏ-వెలుగు శాఖకు బదలాయించిన విషయం పాఠకులకు తెలిసిందే. బదలాయించినప్పటి ను ంచి దాదాపు 6 నెలల గౌరవ వేతనాలు చెల్లించలేదని ఆర్పీలు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కు శుక్రవారం వినతిపత్రం అందజేసి విన్నవించుకున్నారు. త్వరలోనే వేతనాలు కూడా అందజేసేలా తగిన చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించినట్లు ఆర్పీలు పేర్కొన్నారు. తమ సమస్యల పట్ల వెంటనే స్పందించడం పై ఆర్పీలు సంతృప్తిని వ్యక్తపరిచారు.

# బైజూస్ అక్రమాలపై విచారణ చేయాలి

## - జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గత ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికి బైజుస్ కంటెంటుతో ట్యాబ్లు ఇస్తామని విద్యార్థులకు ఇవ్వకుండా మోసం చేసిన బైజూస్ సంస్థ అక్రమాలపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ కోరారు. జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ అప్పటి వైసిపి ప్రభుత్వం బైజూస్ కంటెంట్ తో విద్యార్థులకు అందరికీ ట్యాబ్ ద్వారా పాఠ్యపుస్తకాలు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారని గుర్తు చేశారు. బైజుస్ సంస్థ సీఈవో రవీంద్రన్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్ )లో భాగంగా అన్ని తరగతి విద్యార్థులకు ఉచితంగా కంటెంట్ లోడ్ తో ట్యాబులు ఇస్తామని ఒప్పుకున్నారని అప్పటి ప్రభుత్వం మాత్రం ఏడాదికి 580 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అప్పటి సీఎం జగన్ తెలియజేశారని తెలిపారు. బైజుస్ సంస్థ ఉచితంగా కంటెంట్ ఇస్తామంటే ఆ సంస్థకు ఏడాదికి 580 కోట్ల రూపాయలు చెల్లించడంపై అనుమానాలు ఉన్నాయని, అప్పటి పెద్దల హస్తముందేమోనన్న అనుమానాలు ఉన్నాయని వాటిపై విచారణ జరిపించి నిగ్గు నిజాలు ప్రజలకు తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సాయి, నరేష్ పాల్గొన్నారు.

# బ్రహ్మ రథానికి కాంచీపురం వస్త్రాలు బహూకరణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దాతలు కాంచీపురం నుంచి తెచ్చిన నూతన వస్త్రాలను బ్రహ్మ రథానికి బహుకరించినట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం నింబగల్లు గ్రామానికి చెందిన దాతలు లత్తవరం కృష్ణయ్య వారి సతీమణి సుంకమ్మ నూతన వస్త్రాలను ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులకు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తమ ఇలవేల్పు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి మొక్కుబడి సమర్పించడంలో భాగంగా కాంచీపురం నుంచి రూ. 1లక్ష వెచ్చించి నూతన వస్త్రాలను తెచ్చినట్లు తెలిపారు. దాతల పేరు మీద ఆలయ అర్చకులు నరసింహ స్వామి మూలమూర్తి చెంత విశేష పూజలు నిర్వహించి వారికి స్వామి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, గుండురావు, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది ప్రసాద్, నరసింహులు పాల్గొన్నారు.

# అమిలినేని సురేంద్రబాబు కూతురి వివాహ మహోత్సవానికి హాజరైన అహుడా చైర్మన్ టి.సి.వరుణ్..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా కేంద్రంలోని రాంనగర్ 80 ఫీట్ రోడ్డు ఎక్స్టెన్షన్ లో భారీ సెట్ వేసి అంగరంగ వైభవంగా నిర్వహించిన కళ్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహానికి అనంతపురం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి.సి. వరుణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, తదితరులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శిలు ఇండ్ల కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి అవుకు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అపుస్మా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.

అనంతపురం విద్య మేజర్ న్యూస్ :

# జిల్లా ప్రోగ్రామ్ మేనేజింగ్ ఆఫీసర్ గా సి.శ్రీనివాస రెడ్డి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లా ప్రోగ్రాం మేనేజింగ్ ఆఫీసర్ గా సి. శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. క్రిష్టిపాడు పి హెచ్ సి లో వైద్యాధికారిగా పనిచేయుచున్న జిల్లా ప్రోగ్రాం మేనేజింగ్ ఆఫీసర్ గా అనంతపురం నేషనల్ హెల్త్ మిషన్‌లో నియమితులయ్యారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు కె.సి. నాగరాజు.టి. ఈశ్వరయ్య,యం. తిమ్మరాజు,ఆయుష్ సుధాకర్,కె. సుదర్శన్ రెడ్డి,డి. మహేంద్ర బాబు,సునీల్ బాబు పాల్గొన్నారు.

